నెరవేరుతున్న మరో హామీ
ఆటోడ్రైవర్ల సేవలో
శ్రమజీవులకు గౌరవం, స్వావలంబనకు ప్రోత్సాహం

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 191 | ది. 4-10-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 191 | Date : 4-10-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |



నెరవేరుతున్న మరో హామీ
ఆటోడ్రైవర్ల సేవలో
శ్రమజీవులకు గౌరవం, స్వావలంబనకు ప్రోత్సాహం





## నెరవేరుతున్న మరో హామీ

# ఆటోడ్రైవర్ల సేవలో



ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్
**డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం**
అందిస్తోంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే**

4వ తేదీ అక్టోబర్ 2025
ఉదయం 11 గంటలకు
పథకం ప్రారంభం

2,90,669 మంది
లబ్ధిదారుల ఖాతాల్లో
రూ.436 కోట్లు జమ



శ్రమజీవులకు గౌరవం, స్వావలంబనకు ప్రోత్సాహం

## రెవెన్యూ శాఖ అవగాహన గ్రామసభ





**విస్సన్నపేట,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల గ్రామంలో శుక్రవారం ఉదయం మండల రెవిన్యూ ఉద్యోగులు అవగాహన రీసెర్వేపై అవగాహన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పొద్దుటూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవిన్యూ సర్వే విభాగం డిప్యూటీ తహశీల్దార్ విజయభాస్కర్, ఆర్ ఐ సుజాత, వీఆర్వో చెన్నారావు భూముల రీసర్వే ప్రక్రియ, తద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలు వివరించారు. డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, తెల్ల దేవరపల్లి పీఏసీయస్ అధ్యక్షుడు వీరమాచినేని కృష్ణ ప్రసాద్, తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు పులపాక శ్రీనివాసరావు, మండలం పార్టీ ఉపాధ్యక్షుడు మేడా రాజశేఖర్, రైతు,ఎస్సీ విభాగాల జిల్లా నాయకులు దమ్మాలపాటి సాంబశివరావు, కోలేటి రంగారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో లడ్డూ 1,22,999 లడ్డు దక్కించుకున్న చలికి



**కాకినాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో గత 11 రోజులుగా నవరాత్రుల పురస్కరించుకుని విశేష పూజలు అందుకున్న శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన లడ్డుని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రముఖ వ్యాపారవేత్త చలికి వీరేంద్ర ఈ సంవత్సరం 1,22,999 , రూపాయలకు దక్కించుకుని అమ్మవారి ప్రసాదం కింద స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారు తన కుటుంబాన్ని బంధుమిత్రులను ఆయురారోగ్యాలతో ఆశీర్వదిస్తూ వస్తుందని ఆ నమ్మకంతో ఈ సంవత్సరం కూడా తాను అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వేలంపాటలో పాల్గొన్నారని తాను అనుకున్న ప్రకారం లడ్డు తనకు దక్కడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు వేలంపాటలో తనతో పాటు వీరేంద్ర కుమార్తె శ్రీ సాయి అశ్విత కూడా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ గంది బాబ్జి , ప్రముఖ బిల్డర్, కమిటీ మెంబర్ నక్కంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన దుర్గ గుడి పాలకమండలిలో నేరచరిత్ర కలిగిన వారికి డైరెక్టర్ పదవి ఎలా కల్పిస్తారు



**తిరువూరు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** తిరువూరు ఆరోపిస్తున్న వేముల గురునాథం భాగ్యలక్ష్మినా కూతురి హత్య కేసులో ముద్దాయి గా ఉన్న తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు మండలం రేపూడి గ్రామానికి చెందిన తరిగొప్పల హుస్సేన్ భార్య తరిగొప్పల పార్వతి (A3) కు విజయవాడ దుర్గగుడి పాలకమండలి డైరెక్టర్ పదవి కల్పించిన తెలుగుదేశం పార్టీ నేతలు.పవిత్రమైన దుర్గగుడి పాలకమండలి లో నేరస్థులకు స్థానం ఎలా కల్పించారు..2020 లో నా కూతురి ను తరిగొప్పల హుస్సేన్, పార్వతి ల కుమారుడు సీతారామరాజు కు ఇచ్చి వివాహం జరిపించాము. పెళ్లి జరిపించిన దగ్గర నుంచి అత్త, మామ, భర్త వరకట్నం ఇంకా కావాలని వేదిస్తూ.. 2022 లో అనకాపల్లి తీసుకొని వెళ్లి కొట్టి చంపేసి ఆత్మహత్య గా సృష్టించారు.మేము అక్కడ కేసు పెట్టాము. ముద్దాయిలు ముగ్గురు కూడా రిమాండ్ చేసి వచ్చారు. కేసు విశాఖపట్నం కోర్ట్ లో ప్రస్తుతం నడుస్తుంది. A3 గా ఉన్న తరిగొప్పల పార్వతి కు ఇప్పుడు పవిత్రమైన దుర్గగుడి లో డైరెక్టర్ పదవి ఇచ్చారు. ఆ పదవి ను అడ్డపెట్టుకొని కేసు ను నీరుగారుస్తారని మాకు అనిపిస్తుంది. నేరస్థులకు పదవులు కల్పించిన తెలుగుదేశం పార్టీ వారు ఆలోచన చేయండి.

## 6వ తేదీన వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా

**కాకినాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** వికాస ఆధ్వర్యంలో ఈనెల 06వ తేదీ సోమవారం "వికాస" కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" లో "జాబ్ మేళా" నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళాలో బజాజ్ కేపిటల్ ప్రై.లి.లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఫైనాన్షియల్ అడ్వైజర్, టెలీకాలర్, ఐసాన్ ఎక్స్‌పీరియన్స్ కంపెనీలో టెలి సేల్స్ రిప్రెజంటేటివ్, డెక్కన్ కెమికల్స్ ట్రైనీ (ప్రొడక్షన్ ,మెకానికల్ మెయిన్టనెన్స్), హ్యూండాయ్ మోబీస్, ఇసుజు కంపెనీల్లో టెక్నిషియన్, పహర్పూర్ కంపెనీలో ఆపరేటర్, టెక్నిషియన్, ఫాక్స్ కాన్ కంపెనీలో మొబైల్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ, ఐ.టి. ఐ. డిప్లొమో, బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12వేలు నుండి రూ.20వేలు వరకు జీతం,ఇన్సెంటివ్స్, భోజనం, వసతి , రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 06వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9గం.లకు సర్టిఫికెట్స్ నకళ్ళతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376222 www.vikasajobs.com .

# నూజివీడు జిఎంహెచ్ సంస్థ అభివృద్ధికి తోడ్పాటు

– మేటాస్ సంస్థ సీఈవో అనిల్ కుమార్



**నూజివీడు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** నూజివీడు జిఎంహెచ్ హాస్పిటల్, మేటాస్ నర్సింగ్ కాలేజ్, సెవెంత్ డే అడ్వెంటిస్ట్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలలో మేటాస్ సీఈవో అనిల్ కుమార్ పర్యటించారు. ఆయా సంస్థల ప్రతినిధులతో కలిసి సంస్థల నిర్వహణ పనితీరు అక్కడ సమస్యలు అన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈవో సమక్షంలో ఇప్పటివరకు జిఎంహెచ్ హాస్పటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పనిచేసిన ప్రసంగి సూరత్ కి బదిలీ కావడంతో నూతన అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్గా డాక్టర్ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా నూజివీడు సెవెంత్ డే అడ్వెంటిస్ట్ స్కూల్ ప్రిన్సిపాల్గా పనిచేసిన తిరుపతిరావు బదిలీ అవ్వగా, ప్రిన్సిపాల్ గా నేడు మనోజ్ కుమార్ బాధ్యతల స్వీకరించారు. ఇప్పటివరకు జిఎంహెచ్ హాస్పిటల్ నర్సింగ్ సూపర్డెంట్ గా పనిచేసిన డి.యువ అంజలిన్ రిటైర్మెంట్ కి దగ్గరవడంతో నూతన నర్సింగ్ సూపర్డెంట్గా వై.యాని నీ నియమించారు. అనంతరం మేటాస్ సీఈవో అనిల్ కుమార్ మాట్లాడుతూ సంస్థలో ఉన్న ప్రతిఒక్కరి కలుపుకుని ముందుకు వెళ్తానని మేటాస్ అభివృద్ధికి కృషి చేస్తానని ఇప్పటికే నూజివీడు జిఎంహెచ్ హాస్పిటల్ లో ఆర్థోపెడిక్, పిరియాడిక్, గైనకాలజీ, పల్మనాలజిస్ట్, ఐ డాక్టర్ వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు ఉన్నారని త్వరలోనే మరికొంతమంది డాక్టర్లను నియమిస్తామని హాస్పిటల్ లో త్వరలో డయాలసిస్ యూనిట్, ఒక గ్లూకోమా సెంటర్ కూడా ప్రారంభించే ఆలోచన చేస్తున్నామన్నారు. అదేవిధంగా నూజివీడు నియోజకవర్గంలోని గ్రామాల్లోని వృద్ధుల కోసం ప్రత్యేక వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి, వారికి వైద్య సేవలతో పాటు అన్ని సదుపాయాలు కల్పించినట్లు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇప్పటికే గ్రామాలలో వైద్య పరంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇప్పటివరకు ఈ గిఫ్ఫర్డ్ మెమోరియల్ హాస్పిటల్ ఇక్కడ సేవలందించడం మొదలెట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని వచ్చే సంవత్సరం ఇక్కడ భారీగా 100 సంవత్సరాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.

# కృష్ణ విశ్వవిద్యాలయం కబడ్డీ టీం ఎంపిక....!





**మైలవరం,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** కర్ణాటకలోని రాణి చెన్నమ్మ యూనివర్సిటీ , బెల్గావి లో అక్టోబర్ 4 నుంచి 7వ తేదీ వరకు జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయం కబడ్డీ పోటీలలో పాల్గొనే కృష్ణ విశ్వవిద్యాలయం కబడ్డీ టీం ను ఎంపికచేయటం జరిగిందని మైలవరం డా. కళాశాల ప్రిన్సిపల్ మరియు అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్లా రవి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గతవారం కళాశాల యందు కృష్ణ యూనివర్సిటీ పురుషుల అంతర్ కళాశాల కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని,ఈ పోటీలలో టీం ల నుంచి మెరుగైన క్రీడాకారులను గుర్తించి కృష్ణా విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపిక చేయటం జరిగిందన్నారు.కృష్ణా విశ్వవిద్యాలయం జట్టును బెల్గావి లో ఈ నెల 4 నుంచి 7వ తేదీ వరకు జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు పంపడం జరుగుతుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఈ పోటీలు నాక్ ఔట్ కమ్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తారనీ, ఈ పోటీలలో కృష్ణ విశ్వవిద్యాలయం టీం నకు మేనేజర్ గా మైలవరం ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి వ్యవహరి స్తారని, కోచ్ గా నలంద కళాశాలకు చెందిన ఎన్.వెంకటేశ్వరరావు, టీం కెప్టెన్ గా శ్యామ్ కుమార్ ను నియమించారని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఇల్లా రవి తెలియజేశారు.

**యూనివర్సిటీ టీం వివరాలు:** విజయ వ్యాయామ కళాశాల నుంచి శ్యాంకుమార్, సాయి ప్రసన్న , వెంకటేశ్వర్లు సిద్ధార్థ కళాశాల నుంచి మహేష్ , మధు ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి శామ్యూల్ రాజ్ , కిరణ్ కెబియన్ కళాశాల నుంచి ఫిరోజ్ ,తేజ ఎల్ ఎచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అజయ్ బాబు నలంద కళాశాల నుంచి యశ్వంత్ కుమార్ ఏ జి ఎస్ జి ఎస్ కళాశాల నుంచి గోపి చంద్ వికాస్ కాలేజ్ నుంచి వెంకటేశ్వరరావు అలాగే లయోలా కాలేజీ నుంచి మహేష్ లు ఎంపిక అయ్యారు.

# పెరుగుతున్న రాజకీయ ఉష్ణోగ్రత

## ఎన్ని ఏసీలు ఉన్నా తగ్గని ఉక్కపోత



**విస్సన్నపేట,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీ కావడంతో పాటు గత అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక ఓట్లు కూటమి ప్రభుత్వం రాబట్టిన చరిత్ర తెలిసిందే. భారీ మెజార్టీ రావడానికి బడుగుల ఓట్లు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి సంయుక్త ఓటు బ్యాంకుతో సర్పంచ్ ఎన్నికల కురుక్షేత్ర రణరంగంలో తొలివిఘ్నం దాటేందుకు అధిష్టానం ఆశీస్సులు పొంది అభ్యర్థిగా లైమ్ లైట్ లోకి వచ్చేందుకు సమయం ఉన్న బీసీ మహిళ రిజర్వేషన్ అంచనా తో 15 వేల ఓట్లకు పైగా ఉన్న డెవలప్డ్ విస్సన్నపేట గ్రామపంచాయతీ కోటపై గొడుగు బలహీన వర్గాల తెలుగింటి ఆడపడుచు సేవలు అందించే లక్ష్యంగా తెలుగు తమ్ముళ్లు చాప కింద నీరులా పండుగలను వేదికలగా చేసుకుని అన్న సమారాధన కార్యక్రమాలు, డీజే లు, నిత్య ప్రసాద పంపిణీ, మహా ప్రసాద లడ్డూలు, పువ్వుల దండాలు ఏర్పాటు, డెకరేషన్, ఆటల పోటీలు వృద్ధులకు దుప్పట్లు , వితంతువులకు చీరలు, మండు వేసవిలో గడపగడపకు త్రాగునీరు అందించుట తదితర స్వచ్ఛంద సేవలు అందిస్తూ ప్రజలకు తలలో నాలుక వలె దగ్గరగా ఉంటూ వారి ఓటు బ్యాంకును ఒడిసి పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒక్క తెలుగుదేశం పార్టీ నుండి బీసీ మహిళ రిజర్వేషన్ లక్ష్యంగా ఐదుగురు కుటుంబాల నుండి ఆశావహు లుగా అభ్యర్థి కుర్చీలాటలో పోటీ పడుతున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం అందుతోంది. సీతాలం గాలులు ముందుకు రాకముందే విస్సన్నపేటలో రాజకీయ వేడి గాలుల ఉష్ణోగ్రత ముందు ఏసీలు కూడా పనిచేయడం లేదని పలువురు అనుకుంటున్నారు. ఒక ఆడప డుచు కమ్మ,పద్మశాలి మెజార్టీ ఓటు బ్యాంకు నూరు శాతం సాధించుకు ంటామని అంచనా వేస్తున్నారని , మరి ఒక అభ్యర్థిని ఆర్యవైశ్య మరియు ముదిరాజ్ ఓటర్ల ఆశీస్సులు కొరకు పావులు కదుపుతున్నారని, మరోవైపు ముదిరాజ్ సామాజిక వర్గం నుండి ఒకరు, వేరొకరు తెలు కుల సామాజిక వర్గం నుండి ఇంకొకరు నియోజకవర్గ స్థాయి నేత అండదండలతో పాటు పద్మశాలి సామాజిక వర్గం లో 70 ఏళ్ల రాజకీయ చరిత్ర లో గజకర్ణ గోకర్ణ టక్కు టమార విద్యలు ప్రదర్శించే వారి తలదన్నే నైపుణ్యం కలిగిన రాజకీయ చాణిక్యత కలిగిన కుటుం బం నుండి ఇంకొకరు ఇలా ఎవరి అంచనాలు వాళ్ళు పథక రచన చేసుకుంటూ ముందుకు వెళుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# శ్రీ వాసవీ మాతకు పసుపు కుంకుమలతో అభిషేకం



**పెడన,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి క్షేత్రంలో నిర్వహించిన దసరా మహోత్సవములు ముగింపు సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో శ్రీ వాసవి ప్రార్థన మందిరం నందు నిర్వహించిన భారీ అన్న సమారాధన విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి పెడన పట్టణ మండల పరిసర ప్రాంత ఆర్యవైశ్య సోదర సోదరీమణులు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాత అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాతకు పసుపు కుంకుమల అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మంది పైగా ఆర్యవైశ్య దంపతులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించారు. శ్రీ వాసవి క్షేత్రానికి విచ్చేసిన భక్తులు జై వాసవి జై జై వాసవి అనిస్మరిస్తూ వాసవి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ సందర్భంగా మహిళా భక్తులు శ్యామలా దండకం మహాలక్ష్మి అష్టకం లలితా సహస్రం అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేశ శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా ఆర్థిక సలహాదారులు సమయమంతుల ముత్యాలరావు ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ గుప్తా కార్యదర్శిలు కోడూరి రమేష్ జవాజి నాగు సమయ మంత్రి కుమార్ కోశాధికారి తాడేపల్లి కృష్ణ ప్రసాద్ రావు కార్యవర్గ సభ్యులు తమ్మన నాగరాజు తాడేపల్లి రామకృష్ణ కాల్లేపల్లి బంగారం జల్లూరి రవికాంత్ జల్లూరి సత్యనారాయణ పాదర్తి కోటేశ్వరరావు వేముల రమేష్ ఉదయగిరి గోపాల్ పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి క్షేత్రంలో నిర్వహించిన దసరా మహోత్సవములు ముగింపు సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో శ్రీ వాసవి ప్రార్థన మందిరం నందు నిర్వహించిన భారీ అన్న సమారాధన విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి పెడన పట్టణ మండల పరిసర ప్రాంత ఆర్యవైశ్య సోదర సోదరీమణులు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాత అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పెడన పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాతకు పసుపు కుంకుమల అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మంది పైగా ఆర్యవైశ్య దంపతులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించారు. శ్రీ వాసవి క్షేత్రానికి విచ్చేసిన భక్తులు జై వాసవి జై జై వాసవి అనిస్మరిస్తూ వాసవి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఈ సందర్భంగా మహిళా భక్తులు శ్యామలా దండకం మహాలక్ష్మి అష్టకం లలితా సహస్రం అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా ఆర్థిక సలహాదారులు సమయమంతుల ముత్యాలరావ కార్యవర్గ సభ్యులు బోధినపల్లి శ్యాంప్రసాద్ జల్లూరి సత్యనారాయణ సభ్యులు పెనుగొండ మావిల్లు ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## పెడనలో సుఖీభవ ఫౌండేషన్ సేవా కార్యక్రమం



**పెడన,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా పెడన మండలం : నిరుపేదలకు తోడ్పాటు అందిస్తూ సుఖీభవ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నది. శుక్రవారం మండల పరిధిలోని నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి పెడన ప్రెస్ క్లబ్ సభ్యులు పుట్టి కృష్ణప్రసాద్ యండూరి సుబ్రమణ్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్టి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ – "సేవా కార్యక్రమాలకు పెడన ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుంది" అని తెలిపారు. అదేవిధంగా యండూరి సుబ్రమణ్యం మాట్లాడుతూ %-% ఊటుకూరి సుబ్బమ్మ అనే వృద్ధురాలు ఎటువంటి ఆసరా లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే సుఖీభవ ఫౌండేషన్ అధినేత అద్దంకి నాగశంకర్ స్పందించి ఆమెకు నిత్యావసర సరుకులు అందించారని, ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రౌతుల పైడిరాజు పడమట సాగర్ నిర్మల తదితరులు సుఖీభవ ఫౌండేషన్ ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ 2025లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు సన్మానం...!

- డీఎస్సీ కి ఎంపికైన అభ్యర్థులను సన్మానించిన
- పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా



**జి.కొండూరు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** మెగా డీఎస్సీ 2025లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు శుక్రవారం అభినందించి వారిని ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, ఆత్కూరు గ్రామానికి చెందిన మెండెం రాము స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీషు) గా,ఆత్కూరు గ్రామానికే చెందిన మెండెం దివ్య సెకండరీ గ్రేడ్ టీచర్ గా అలాగే జి.కొండూరు గ్రామానికి చెందిన మేచారపు గోపి స్కూల్ అసిస్టెంట్( సోషల్ ) గా ఎంపిక అయ్యారని రాఘవరాజు పేర్కొన్నారు. రాము అతిపేద కుటుంబానికి చెందిన వారని, గత 12 సంవత్సరాలుగా కడప జిల్లాలో ఉపాధ్యాయుడిగా ఒక ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తూ మెగా డీఎస్సీ 2025 ద్వారా స్కూల్ అసిస్టెంట్(ఇంగ్లీషు)గా ఎంపిక అయ్యారని తెలిపారు.జి.కొండూరు గ్రామానికి చెందిన మేచారపు గోపి గత 11 సంవత్సరాల నుంచి పెయింట్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పేద కుటుంబానికి చెందిన గోపి ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించడం సంతోషంగా ఉందని రాఘవరాజు అన్నారు.ఈ ఇద్దరి జీవితం పేద విద్యార్థులకు ఆదర్శం అన్నారు.మెగా డీఎస్సీ 2025లో ఉద్యోగాలు పొందిన ముగ్గురు అభ్యర్థులు ఉపాధ్యాయ వృత్తిలో రాణించి, విద్యార్థుల ను మంచి ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని రాఘవరాజు కోరారు.అనంతరం ఆయన రాము, మెండెం దివ్య,మేచారపు గోపి లకు శాలువాలు కప్పి సన్మానించారు.వారికి పి ఆర్ టి యు సంఘం తరుపున క్యాలండర్, సిఎల్ బుక్, ఒక పౌచ్ అందజేశారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**విస్సన్నపేట,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మండల రెవెన్యూ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజాత విఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం





**తోట్లవల్లూరు, అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం, మానసిక వికాసం సాధించవచ్చు అని ధ్యాన విద్వారిష్ట, సీనియర్ పిరమిడ్ మాస్టర్ స్వర్ణలత తెలియజేశారు. మండలంలోని దేవరపల్లిలో పత్రీజీ పిరమిడ్ కేంద్రం ద్వితీయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. పిరమిడ్ సేవాదళ్ జిల్లా కన్వీనర్ మూడే శివశంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్వర్ణలత మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం పత్రీజీ అద్భుతమైన ధ్యాన మార్గాన్ని ప్రజలకు అందించారని అన్నారు. ప్రతి ఒక్కరూ పిరమిడ్ ద్వారా ధ్యానం చేసి సంపూర్ణ ఆరోగ్యం తో పాటు ఆత్మజ్ఞానం పొందాలని కోరారు. శాఖాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని సూచించారు. ప్రతి ఒక్కరూ పిరమిడ్లను నిర్మించడం ద్వారా భూ మండలాన్ని బలోపేతం చేయాలని కోరారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్లు శివలీల, అరుణకుమారి, అన్నం వీరభద్రరావు, రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 191 | ది. 4-10-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 191 | Date : 4-10-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


# పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయండి

- 2026 జనవరి కల్లా ఎడమ కాలువ పనులు పూర్తి కావాలి
- ఈ ఏడాది నవంబరు నుంచే ప్రధాన డ్యామ్ పనులు మొదలు పెట్టండి
- పోలవరం ప్రాజెక్టుపై జల వనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**అమరావతి, అక్టోబరు 3 (వార్తాప్రభ) :** గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలనే లక్ష్యంతో పనులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను, కాంట్రాక్టు సంస్థలను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యానికి అనుగుణంగా వేగంగా పనులు పూర్తి చేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో శుక్రవారం పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర జలసంఘం, నిపుణుల కమిటీ నుంచి ఎప్పటికప్పుడు ప్రాజెక్టు పనులపై అనుమతులు తీసుకుని పనుల్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు జారీ చేశారు. డయాఫ్రం వాల్ మొత్తం 63,656 క్యూబిక్ మీటర్లకు గానూ 37,302 క్యూబిక్ మీటర్ల మేర పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. బట్రస్ డ్యామ్ పనులు వందశాతం పూర్తి అయినట్లు తెలిపారు. వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా 74 శాతం మేర పూర్తైనట్టు సీఎంకు తెలియచేశారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి కావాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ప్రధాన డ్యామ్ ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనుల్ని నవంబరు 1 నుంచే ప్రారంభించాలని.. 2027 డిసెంబరుకు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువను అనుసంధానించే సొరంగాల నిర్మాణం, ఎడమ కాలువకు అనుసంధానం చేసేలా అప్రోచ్ ఛానల్, హెడ్ రెగ్యులేటర్, ఇరిగేషన్ టన్నెల్, కేఎల్ బండ్ లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రధాన ఎడమ కాలువను 2026 జనవరి నాటికల్లా అనకాపల్లి వరకూ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు పరిహార, పునరావాసాన్ని నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.

**పోలవరం వద్ద పర్యాటక ఆకర్షణలు ..** దేశంలోనే అత్యుత్తమ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న పోలవరం వద్ద పర్యాటకులను ఆకర్షించేలా నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టు నుంచి భద్రాచలం, పాపికొండలు, దిగువన ధవళేశ్వరం వరకూ వివిధ ప్రాంతాలను అద్భుతంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కనెక్టివిటీ కింద ఐకానిక్ రోడ్డు నిర్మించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిని జాతీయ రహదారికి అనుసంధానించేలా చూడాలన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఆర్టీజీఎస్‌కు అనుసంధానించాలని సూచించారు. వచ్చే వర్షాకాల సీజన్‌లోగా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు సీఎస్ కే.విజయానంద్, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఉత్తరాంధ్ర వరద ప్రభావిత ప్రాంతాల్లో సమన్వయంతో పని చేయండి

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖల అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- పారిశుధ్య లోపం, రక్షిత తాగు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి
- ఉత్తరాంధ్రలో వరదలు, వర్షాలపై అధికారులతో సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి



**విజయవాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ఉత్తరాంధ్ర జిల్లాల్లో నెలకొన్న వరదల దృష్ట్యా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రక్షిత మంచినీటి సరఫరా శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అప్రమత్తం చేశారు. వంశధార, నాగావళి నదులకు వచ్చిన వరదల మూలంగా ప్రభావితమయ్యే గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచి నీరు కలుషితం కాకుండా చూసేందుకు రక్షిత మంచి నీటి సరఫరా శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పని చేయాలని ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యా లయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖల అధికారులతో ఉత్తరాంధ్ర జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై సమీక్షించారు. ఉత్తరాంధ్రలో తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, దెబ్బ తిన్న పంటలు, వరద గురించి అధికారులు వివరించారు. ఒడిశా నుంచి వరద ప్రవాహం అధికంగా ఉందని, దీంతో శ్రీకాకుళంలోని గొట్టా బ్యారేజీ, వంశధార ప్రాజెక్టులకు అనుకున్న మేర కంటే అధికంగా వరద నీరు వస్తోందని తెలిపారు. ప్రాజెక్టుల పరిధిలోని పరివాహక ప్రాంతాల్లో ఉన్న వారిని, ముంపు గ్రామాలను ఇప్పటికే జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసిందని వివరించారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు.

**సహాయక చర్యల్లో భాగస్తులు కావాలి..** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు, రక్షిత మంచినీటి శాఖ అధికారులు-ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖలో సమన్వయం చేసుకొంటూ, సహాయక చర్యల్లో భాగస్తులు కావాలని ఉప ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. వరద ప్రాంతాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూసుకోవాలనీ, అవసరమైతే సమీప జిల్లాల పారిశుధ్య సిబ్బంది సేవలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బందికి ఉందన్నారు. గ్రామాల్లో క్లోరిన్ కలిపిన తాగునీటిని సరఫరా చేయాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు తన కార్యాలయానికి తెలియచేయాలని ఆదేశించారు.

# భారీ వర్షాలకు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా

- దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ వెంటనే పునరుద్ధరించాలి
- పంటనష్టం అంచనా వేయండి
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరదలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ ను వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరద ప్రవాహాలపై ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్షకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరయ్యారు. ప్రస్తుతం ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గొట్టా బ్యారేజి, తోటపల్లి బ్యారేజీ పరిధిలో భారీ ఎత్తున వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ముఖ్యమంత్రికి వివరించారు. ఒడిశాలోని వేర్వేరు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వంశధార నదికి 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా మూరీడు జిల్లాల్లో నలుగురు మృతి చెందినట్టు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. విశాఖ నగరం కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో ఒకరు మృతి చెందినట్టు అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రస్తుతానికి వర్షం లేదని... అయినా ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో ఆయా నదుల్లో వరద ఉందని అధికారులు సీఎంకు వివరించారు. వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్తును వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని సీఎం సూచించారు. వరద కారణంగా నీట మునిగిన పంటను కూడా లెక్కించి పంట నష్టం అంచనాలను తయారు చేయాలన్నారు. అదే సమయంలో వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు గానూ రిజర్వాయర్లను నీటితో నింపాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను మానవీయ కోణంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

# పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలి.. ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు

- వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన



**అమరావతి,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ఒడిశా రాష్ట్రంలోని గోపాల్‌పూర్ సమీపంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినే అవకాశం ఉందని, వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు తక్షణమే ఫీల్డ్‌లోకి దిగి పంటల నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని ఆదేశించారు. అవసరమైతే ఇతర జిల్లాల సిబ్బందిని కూడా ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలకు తరలించి పంటల అంచనాలు వేయడంలో, రైతులకు సహాయం చేయడంలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వాయుగుండం ప్రభావం తగ్గిన తరువాత ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు అందించాలంటూ వ్యవసాయ శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇరిగేషన్ శాఖలతో సమన్వయంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతులు నష్టపోకుండా ప్రతి ఒక్క అధికారి కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతుల పక్కన నిలబడి ఉంది. వాయుగుండం, వర్షాల ప్రభావం ఎంతటి సవాళ్లను విసిరినా, అధికారులు క్షేత్రస్థాయిలో జాగ్రత్తలు తీసుకుని రైతులకు అండగా నిలవాలని మంత్రి పేర్కొన్నారు.

**భారీ వర్షాలు - వరద పరిస్థితులపై ఆరా..** ఒడిసా, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఫోన్ ద్వారా ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అచ్చెన్న అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో NDRF, SDRF, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు.




# ఉత్తరాంధ్ర భారీ వర్షాలు

## వరద పరిస్థితులపై హోం మంత్రి అనిత సమీక్ష



**అమరావతి,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వరదల ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూములు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద సహాయక చర్యల్లో NDRF, SDRF, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్థంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టం చేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రజలు తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు. విపత్తుల సంస్థ నుంచి హెచ్చరిక సందేశం వచ్చిన వెంటనే ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కి అవమానం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

-మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**అమరావతి,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ కి అవమానం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హెచ్చరించారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహానికి మంటలు అంటుకున్న ఘటనను మంత్రి స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు వెలగపూడి సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ......ఈ ఘటన జరగడం దురదృష్టకరం, జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఇప్పటికే సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. దోషులు ఎవరైనా వదిలే ప్రసక్తే లేదు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కి అవమానం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఈ రోజు సాయంత్రం లోపు కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై విద్వేషాలు రెచ్చగొట్టేలా ఎవరూ మాట్లాడొద్దు. జాతీయ నేతల విగ్రహాలకు అవమానం కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**అమరావతి,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో 2026 సంవత్సరంలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు (BIEAP) శుక్రవారం ప్రకటించింది. విద్యార్థులు పరీక్షలకు ముందుగానే ప్రణాళికతో సన్నద్ధమయ్యేందుకు వీలుగా ఈ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షలు 2026 ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై మార్చి 24 వరకు కొనసాగుతాయి. విడుదల చేసిన టైమ్‌టేబుల్ ప్రకారం, ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23న, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24న మొదలవుతాయి. అన్ని పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్, ఆర్ట్స్, కామర్స్ గ్రూపులకు సంబంధించిన పూర్తి సబ్జెక్టుల వారీగా టైమ్‌టేబుల్‌ను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ bie.ap.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. థియరీ పరీక్షల కంటే ముందే ప్రాక్టికల్ పరీక్షలను పూర్తి చేయనున్నట్లు బోర్డు తెలిపింది. జనరల్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. వొకేషనల్ కోర్సుల వారికి మాత్రం జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు ప్రాక్టికల్స్ జరగనున్నాయి. వొకేషనల్ ప్రాక్టికల్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో ఆదివారాలతో సహా నిర్వహిస్తామని పేర్కొంది.

# పొడి చెత్తకు నిత్యవసర సరుకులు అందిస్తాం- మంత్రి కొల్లు రవీంద్ర

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలసి స్వచ్ఛ రథాలను ప్రారంభించిన మంత్రి**

**మచిలీపట్నం అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొడి చెత్తను తీసుకొచ్చిన వారికి బదులుగా నిత్యవసర సరుకులు అందిస్తామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రి నగరంలోని కోనేరు సెంటర్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి స్వచ్ఛ రథం వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా స్వచ్ఛ రథం వాహనాలను ప్రారంభించామన్నారు. వ్యర్థాలను సేకరించేందుకు కృష్ణాజిల్లాలోని నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏడు స్వచ్ఛ రథాలను కేటాయించామని తెలుపుతూ వీటి ద్వారా ఇనుము, ప్లాస్టిక్, పేపర్లు వంటి పొడి చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. పొడి చెత్తను సేకరించి అందించిన వారికి స్వచ్ఛ రథం వాహనం దగ్గర దానికి సమానమైన నిత్యావసర సరుకులు అందించడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి మచిలీపట్నం నగరాన్ని సందర్శించినప్పుడు డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తరలించేందుకు ఆదేశాలు ఇచ్చారని, ప్రస్తుతం దానిని 75 శాతంమేర తరలించామని, మిగిలిన



చెత్తను త్వరలోనే తరలించి స్వచ్ఛ ప్రాంతంగా చేస్తామన్నారు. చెత్తను తరలించేందుకు ఉన్న రెండు కంపాక్టర్లకు అదనంగా మరో కంపాక్టర్ ను రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు మంజూరు చేసిందని, వీటి ద్వారా జిల్లాలోని చెత్తను ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు పది సూత్రాలను ఏర్పాటు చేసిందని వివరిస్తూ దానిలో స్వచ్ఛ ఆంధ్ర అనేది కీలకమైన ఒక సూత్రమని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో ఏడు స్వచ్ఛ రథాలను ప్రారంభించుకోవడం జరిగిందని, వీటి ద్వారా గ్రామాల్లో గృహాల వద్ద వృధాగా పేరుకుపోయిన ఇనుము, ప్లాస్టిక్, పేపర్లు, అట్ట పెట్టెలు, గాజు సీసాలు తదితర పొడి చెత్తను సేకరించి స్వచ్ఛ రథం వద్ద అందించినట్లయితే దానికి సమానమైన కందిపప్పు, మినప గుళ్ళు, పేస్టు, షాంపూ, కొబ్బరి నూనె, సబ్బులు, పెన్నులు, ఉల్లిపాయలు తదితర నిత్యవసర వస్తువులను అందించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా చేయడం ద్వారా వ్యక్తిగతంగా లబ్ధి పొందడంతో పాటు పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుందని ఈ వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలందరూ తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించి స్వచ్ఛ జిల్లాగా తయారు చేసేందుకు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక గ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జే అరుణ, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా అధికారి జడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోయ నాగమణి, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాదివాడ రాము తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మా పోరాటాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతుంది

**లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ సభ్యుల ఆవేదన**



**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):**33 రోజులుగా డాక్టర్ ఎన్టీటిపిఎస్ బూడిద రవాణా టెండర్ కాంట్రాక్టర్ కు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాన్ని భగ్నం చేసే కుట్ర జరుగుతుందని...మాజీ మంత్రి జోగి రమేష్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తన అనుచరులతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు డాక్టర్ ఎన్టిటిపిఎస్ లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ సభ్యులు. శుక్రవారం నాడు నిరసన దీక్ష వేదిక వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కోయా వెంకటరావు మాట్లాడుతూ ఒక టీవీ ఛానల్ లో లారీ ఓనర్స్ కు కాంట్రాక్టర్లకు సయోధ్య కుదిరిందని... లోడింగ్ లో పాల్గొంటామని వచ్చిన వార్తలను ఖండించారు. ఇది తమ పోరాటాన్ని భగ్నం చేసే కుట్రగా తెలిపారు. గతంలో వైఎస్ఆర్సిపి అనుచరులు కొందరు యూనియన్ గా ఏర్పడ్డారని ఇప్పుడు వారే కాంట్రాక్టర్ ప్రలోభాలకు లొంగిపోయి అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. టెండర్ రద్దు అయ్యేవరకు పోరాటం ఆపమని హెచ్చరించారు. తమ కాలుష్య బాధిత గ్రామాల ప్రజల అండదండలు ఉన్నాయని.. స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 7న విటిపిఎస్ గేట్లను ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## హసనాపురంలో బాల చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**అనుమసముద్రంపేట అక్టోబర్ 3 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలంలోని హసనాపుర గ్రామములో వెలసి యున్న శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు దసరా నవరాత్రులలో భాగంగా విజయ దశమి సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఈ నవరాత్రులలో భాగంగా అమ్మవారికి అభిషేకములు అలంకరణ మరియు వాహన పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ పెద్దలు ఆలయ కమిటి సభ్యులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి కార్యక్రమమును విజయవంతం చేశారు.

## దైవ దూషణ మానాలి




దైవమే లేకుంటే
జీవితం కడు శూన్యము
వారి కృప లేదంటే
జీవించడం వ్యర్థము
దేవున్నే దూషిస్తే
సృష్టికర్తను వదిలేస్తే
అపారమైన నష్టము
అవధులు లేని నష్టము
దైవ దూషణ పాపము

చూడంగా దారుణము
దాని కంటే మరణమే
అట్టి వారికి శరణమే
భగవంతుని ప్రేమించు
భక్తితోడ పూజించు
వితండ వాదాలకు స్వస్తి
పలకమని నా విజ్ఞప్తి

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## విజయవాడ ఎక్స్‌పోలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ స్టాల్ సందర్శన .

**మచిలీపట్నం అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వంవిజయవాడ వైబ్రేట్ సంయుక్తంగా నిర్వహించిన దసరా ఉత్సవాల సందర్భంలో గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లి"విజయవాడ ఎక్స్‌పో"లిలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీసీసీ) ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసి రైతుల సంక్షేమానికి సేవలు అందించడం విశేషం. ఈ స్టాల్‌ను సందర్శించిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మాజీ మంత్రివర్యులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నెట్టెం రఘురామ్ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ , మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ , నందిగామ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.

**ప్రధాన అంశాలు:**కే డి సి సి బ్యాంక్ ప్రత్యేక స్టాల్‌లో రైతులకు తక్కువ వడ్డీ రుణ పథకాలు, సౌకర్యవంతమైన రుణ విధానాలు బ్యాంకు కంప్యూటరైజేషన్ విధానం గురించి ముఖ్యమంత్రి కి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం వివరించారు పి.యమ్. సూర్యఘర్ మరియు డ్రోన్లకు సంబంధించి రుణ అవకాశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బ్యాంకు చైర్మన్ కి ముఖ్యమంత్రి సూచించారు. చైర్మన్ బ్యాంకు రికవరీ స్థితిని వివరించి, ప్రస్తుతం రికవరీ రేటు 90% ఉన్నదని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రికవరీను మరింత పెంపొందించడానికి, బ్యాంకు పనితీరును మరింత సమర్థవంతం చేయమని సూచించారు. కేడీసీసీ బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్ స్వయం సహాయక సమూహాలకు (ఎస్ హెచ్ జి) ఇచ్చిన రుణాల వివరాలను వెల్లడించి, సుమారు 8,000 ఎస్ హెచ్ జి గ్రూపులకు రుణాలు మంజూరు చేసినట్లు తెలియజేశారు. ఓవర్‌డ్యూస్ రేటు చాలా తక్కువగా ఉన్నందుకు ముఖ్యమంత్రి



ప్రత్యేకంగా బ్యాంకు సిబ్బందిని అభినందించారు.

**ముఖ్యమంత్రి సూచనలు:**రైతులకు మరియు స్వయం సహాయక సమూహాలకు మరింత సౌకర్యవంతమైన రుణ పథకాలను ప్రవేశపెట్టడం పి.యమ్. సూర్యఘర్, డ్రోన్ల వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులకు మరింత రుణాలను అందించడం.కేడీసీసీ బ్యాంకు ఈ రైతుల అవసరాలను అందించడంలో, ప్రభుత్వం ఉద్దేశించిన అభివృద్ధి లక్ష్యాలకు మద్దతుగా నిలవడం దేశంలో మొదటి రెండు మూడు స్థానాల్లో ఉన్న కేడీసీసీ బ్యాంక్ ఉండటం స్ఫూర్తిదాయకమని ఆస్థానాన్ని భవిష్యత్తులో దేశంలో సుస్థిరం చేసుకోవాలని రైతుల సంక్షేమానికి, ఆర్థిక పరిరక్షణకు ఒక మైలురాయిగా నిలవాలని చైర్మన్ నెట్టెం రఘురాం నాయకత్వంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభిలాషించారు.

## దశాబ్దాలుగా దసరా ఉత్సవాలకు పేరు గాంచిన నూజివీడు: మంత్రి పార్థసారథి

**అదే స్ఫూర్తిని కొనసాగించేలా మరింత శోభాయమానంగా రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఈ ఏడాదీ పండగ సంబరాలు**



**నూజివీడు, అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర మైసూర్‌గా పేరుగాంచిన నూజివీడు దసరా ఉత్సవాలు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నూజివీడు శాసనసభ్యులు, రాష్ట్ర గృహ నిర్మాణం మరియు సమాచార, పౌర సంబంధాల శాఖ



మంత్రి కొలుసు పార్థసారథి, ఆయన సతీమణి కొలుసు కమల లక్ష్మీ, జమిందారీ వంశస్తులతో కలసి ఉత్సవాలలో పాల్గొని పూజాదికాలు నిర్వహించారు. నూజివీడు జమీందారీ వారసులు ఎం.ఎం.ఆర్.వి అప్పారావు గారితో కలిసి ఉయ్యూరు ఎస్టేట్లో జమ్మి కొట్టి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం వేదపండితులు ప్రత్యేక మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మాత్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరి ప్రతి ఒక్కరికి లభించాలని, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

## ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలి

**ఎన్‌సిసి స్వచ్ఛత సేవలో లెఫ్టినెంట్ కల్నల్ కన్నన్**

**ఉయ్యూరు(జి.కొండూరు) అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి):**యువత ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని ఎన్‌సిసి మచిలీపట్నం 16 (ఎ) బెటాలియన్ అడ్మిస్ట్రేషన్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ కన్నన్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఉయ్యూరులోని విశ్వశాంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నేషనల్ కేడెట్ కోర్ (ఎన్‌సిసి) ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిసి క్యాడెట్లు శ్రమదానం చేశారు. అనంతరం లెఫ్టినెంట్ కల్నల్ కన్నన్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు, యువతుల్లో దేశభక్తి భావం, జాతీయ సమైక్యత, ఐక్యత, అభివృద్ధి, క్రమశిక్షణ, దేశ రక్షణ వంటి అంశాల్లో అవగాహన పెరుగుతుందని అన్నారు. దేశరక్షణకు కావాల్సిన యువతరాన్ని, దేశ భద్రతకు అవసరమైన సైన్యాన్ని, భావి నాయకత్వాన్ని దేశానికి అందించటంలో ఎన్‌సిసి పలు రకాలు సేవలు అందిస్తోందన్నారు.





విశ్వశాంతి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కె.పద్మజావాణి, ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జయదేవ్ మాట్లాడుతూ సమాజ హితం కోసం, దేశ సమగ్రత, సౌభాగ్యం కోసం యువతలో ఆదర్శ భావాలు పెంపొందించటంలో ఎంతో గురుతరమైన బాధ్యతను పోషిస్తోందన్నారు. విద్యార్థులు, యువతలో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తు లను వెలికితీసి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించటంతోపాటు దేశకోసం, సమాజం కోసం పాటుపడాల్సిన ఆవశ్యకతను గుర్తుచేయట ంలోనూ, వారిలో ఆ విధమైన స్ఫూర్తిని నింపటంలోనూ ఇదోధికంగా కృషిచేస్తోందన్నారు. దసరా పండుగ సందర్భంగా ఇలాంటి స్వచ్ఛత సేవా కార్యక్రమంలో ఉయ్యూరు మున్సిపాలిటీ ప్రాంతంలో ఉన్న శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల ఎన్‌సిసి విద్యార్థులు పాల్గనటం అభినందనీయమన్నారు. కాకినాడ కేంద్రంగా ఉన్న ఎన్‌సిసి కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు మచిలీపట్నం బెటాలియన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కెప్టెన్ వేమూరి ఎలిజబెత్‌రాణి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047 కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామ న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస, అక్షరాలయ ప్రిన్సిపాళ్లు, సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గన్నారు.

## కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తిని ఘనంగా సన్మానించిన షంషూర్, టిడిపి ముస్లీం శ్రేణులు





**కనిగిరి అక్టోబర్ 3 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు ను శు క్రవారం పామూరు పట్టణంలోని బాలే రంతు సాహెబ్ నిలయంలో పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లీం శ్రేణులు షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్, పామూరు పట్టణ టిడిపి యూనిట్ ఇంచార్జ్ షేక్ గౌస్ బాషా, హాస్పిటల్ డైరెక్టర్ మొబీనా మౌలాలి, బూత్ ఇంచార్జ్ షేక్ సలాం ఖాజా మొహిద్దిన్, స్వయంకృషి సేవా సంస్థ వ్యవస్థాపకులు షేక్ నాయబ్ రసూల్, సింగనపల్లి హాజీ మస్తాన్, ఆదంసా వారి షేక్ సత్తార్, రఫీ, కోడి గుంపుల నాయబ్ రసూల్, కావేరి రసూల్, డివి పాలెం చిన్న హాజరత్, కనిగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు తడికమళ్ల సుబ్బారావు పాలపర్తి వెంకటేశ్వర్లు ను దుశాలవతో సన్మానించి పూలమాలతో సత్కరించారు.

## హాస్పటల్ డైరెక్టర్స్ మొబీనా, నరశింగ్ లను ఘనంగా సన్మానించిన షంషూర్, టిడిపి ముస్లీం శ్రేణులు





**కనిగిరి అక్టోబర్ 3 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మొబీనా మౌలాలి, నరశింగ్ సాంబశివరావు లను శుక్రవారం పామూరు పట్టణంలోని బాలే రంతు నిలయంలో పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం శ్రేణులు షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్, పామూరు పట్టణ యూనిట్ ఇంచార్జ్ షేక్ గౌస్ బాషా, స్వయంకృషి సేవా సంస్థ వ్యవస్థాపకులు షేక్ నాయబ్ రసూల్, బూత్ ఇంచార్జ్ షేక్ సలాం ఖాజా మొహిద్దిన్, సింగనపల్లి హాజీ మస్తాన్, కోడిగుంపల నాయబ్ రసూల్,ఆదంసా వారి షేక్ సత్తార్, రఫీ, దిల్ దార్, డివి పాలెం చిన్న హాజరత్, కావేరి రసూల్ పామూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మొబీనా మౌలాలి, సాంబశివరావు లను అభినందించి దుశ్యాలవతో సన్మానించి పూలమాలతో సత్కరించారు

## విజయ నర్తనం- విజయోత్సవం

**కొండపల్లి సంస్కృతి ఎలుగెత్తి చాటిన విజయ నర్తనం**
**కొండపల్లి కీర్తి ప్రతిష్టల్లో మరో మైలురాయి దసరా ఉత్సవాలు**





**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 03(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆధ్యాత్మికతకు, సాంస్కృతికి కొండపల్లి పెట్టింది పేరు,ఎంతో గొప్ప చరిత్ర గల కొండపల్లి విశిష్టత ను నేటితరం మరిచిపోతున్న తరుణంలో విజయ నర్తనం కొండపల్లి ఉత్సవాలు నిర్వహించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్-కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తీసుకునే నిర్ణయం చరిత్ర పుటలు పేజీగా మారింది. సాంస్కృతి సాంప్రదాయాలు, అమ్మవారి పూజలు, అన్న ప్రసాదాలు, ముగ్గుల పోటీలు, ఆటవిడుపులు, సన్మానాలు, పారాషూట్ రైడ్,ఆనందోత్సవాలు..ఇక చివరి రోజు తెప్పోత్సవం మరపురాని మణిహారంగా విజయ నర్తనం ఉత్సవాలకు నిలిచింది. ఈ అపురూప ఘట్టాన్ని చూడడానికి ప్రజలకు వేలాదిగా రావడం విశేషం.

## నిస్వార్థ సేవలకు సన్మానం

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి):**విజయ నర్తనం ఉత్సవాల విజయవంతం లో పోలీసుల కీలక పాత్ర పోషించారు. ప్రమాదం అంచనా కంటికి రెప్పలా కాపాడారు పోలీసులు. చిన్నపాటి అవాంఛనీయ సంఘటన కూడా లేకుండా విజయవంతంగా ముగిసిన కొండపల్లి ఉత్సవాలు. ఈ సందర్భంగా ఉత్సవాల ముగింపు రోజు భద్రత నిరంతరం పర్యవేక్షించిన ఎస్సై విజయలక్ష్మి ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ నిర్వాహకులు.



# ప్రజల ఆరోగ్య సంరక్షణకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చింపు- శాసనసభ్యులు యార్లగడ్డ



**గన్నవరం : అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని 20 మంది రోగులకు యార్లగడ్డ సిఫారసు మేరకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రోగుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వెంకట్రావ్ అందజేశారు. బాపులపాడు మండలంలోని ఏడుగురికి రూ.6.80 లక్షలు, ఉంగుటూరు మండలంలోని ఇద్దరికీ రూ.95 వేలు, గన్నవరం మండలంలోని ఏడుగురికి రూ 5.24 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని నలుగురు రోగులకు రూ.1.36 లక్షలు, వెరసి మొత్తం 20 మందికి రూ.14.36 లక్షల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా రోగుల కుటుంబ సభ్యులకు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువ మంది రోగులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఇందుకోసం ప్రజలందరికీ ఆరోగ్య భీమా సౌకర్యాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. పేద మధ్య తరగతి ప్రజలకు సకల సౌకర్యాలతో కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు ఈ బీమా పథకం ఉపకరిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల సమగ్ర సాధికారతకు సుస్థిర అభివృద్ధి మార్గం- ఎంపీపీ రామిశెట్టి




**ముదినేపల్లి అక్టోబర్ మూడు (వార్త ప్రభ)** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి సాధనకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను అవలంబించాలని ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ ఉదయం ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో, ముదినేపల్లి మరియు మండవల్లి మండలాలకు రెండు రోజుల పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమానికి ఎంపీడీఓ రామకృష్ణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఎంపీపీ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీపీ సత్యనారాయణ గారు, "గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవిష్యత్ తరాల అవసరాలకు భంగం కలగకుండా వర్తమాన అవసరాలను తీర్చడం సుస్థిర అభివృద్ధి సారాంశం" అని అన్నారు. ప్రజల మౌలిక అవసరాలు, గ్రామాల్లో ఉపాధి అవకాశాల కల్పన, విద్యా%-%వైద్య రంగాల అభివృద్ధి, పేదరిక నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను పంచాయతీలు కేంద్రీకరించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు, ఉన్నత విద్యా సంస్థల భాగస్వామ్యం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా గ్రామీణాభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశోక్, ఏవో రమణారావు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నరు.

# ఇక్కడ నేనే బాస్... నా మాటే శాసనం

● నా తర్వాతే పార్టీ, అయినా ఎమ్మెల్యే అయినా ● బెంబేలెత్తుతున్న అధికారులు.. సొంత పార్టీ నాయకులు ● వాటాల కోసం అధికార పార్టీకే పక్కలో బల్లెంలా మారిన సొంత పార్టీ నాయకుడు ● కొండపల్లిలో అధికార పార్టీ మున్సిపల్ నాయకుడి చిందులు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి):**అధికార పార్టీ తన సొంత జాగీరులా వ్యవహరిస్తున్నాడు ఆ పార్టీ మున్సిపల్ నాయకుడు. సొంత పార్టీకే పక్కలో బల్లెంలా మారి చిందులేస్తున్నాడు. తన మనుగడ కోసం పార్టీ అంతర్గత విషయాలు లీకులు చేస్తూ... ఇక్కడ నేనే బాస్ నా మాటే శాసనం అని మున్సిపాలిటీ శాసిస్తున్నాడు. ఎమ్మెల్యే అయినా సరే, పార్టీ అయినా సరే నా తర్వాతే, ఈ పని చేసిన ఏ పని జరిగిన నాకు చెప్పి చేయాలి నా వాటా ఇచ్చి చేయాలని చిందులేస్తున్నట్టు సొంత పార్టీ నాయకులే వాపుతున్నారు. ఇక ఆ నాయకుడి ఆధిపత్యానికి అధికారుల కష్టాలు వర్ణనాతీతం గా మారాయి. నా మాట వినకపోతే అవినీతి ఆరోపణలతో అప్రతిష్ట పాలు చేస్తానని బెదిరింపులు చేస్తూ... దొంగే దొంగ దొంగ అని అర్చినట్లు వ్యవహరిస్తున్నాడు. చైర్మన్ ను గద్దె దింపి తానే ఎక్కాలని ప్రతిపక్షల తో కుయుక్తులు పన్నుతున్నాడు. మున్సిపల్ అధికారులపై పెత్తనం రుబాబు చేస్తున్న,ఆయన అహంకార వైఖరితో బెంబేలెత్తిపోతున్న సొంత పార్టీ నాయకులు కార్యకర్తలు, కొండపల్లి లో నావల్లే బతికింది, నేను లేకపోతే పార్టీ లేదు, అందరూ నా కింద పనిచేయాల్సిందే అంటూ హుక్కు. చివరికి ఎమ్మెల్యే చెప్పిన పని చేయకుండా అడ్డుకున్నారు. సొంత పార్టీకే వెన్నుపోటు పొడిచేలా ప్రతిపక్ష నాయకులతో చీకటి వ్యవహారాలు... మున్సిపల్ కార్యాలయం అంతర్గత సమాచారం, ముఖ్య కగితల లీకులు ఇస్తున్న తను చెప్పినట్టు వినకపోతే చైర్మన్ నైనా తప్పించి నేనే చేయమని అవుతాను అహంకార వైఖరి. తనకు ఇప్పుడున్న పదవి మళ్ళీ ఇవ్వాలని లేకపోతే పార్టీ నాశనం చేస్తానని బెదిరింపులు చూసి నువ్వేరా పోతున్న పార్టీ క్యాడర్.. తన పదవి పోటీలో ఉన్నాడని ఎస్సీ నేతను అతని అనుచరులను పార్టీ కార్యక్రమాలకు సైతం రాకుండా అడ్డుకుంటున్నారు.

# బంగారం చోరీ కేసులో నిందితుల అరెస్ట్

**కేసును చాకచక్యంగా చేదించిన ఇబ్రహీంపట్నం క్రైమ్ బ్రాంచ్ పోలీసులు**
**క్రైం సిబ్బందిని సీఐ అభినందనలు**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి):** బంగారు ఆభరణాల చోరీ కేసులో నలుగురు నిందితులను ఇబ్రహీంపట్నం క్రైం పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ ఎ.చంద్రశేఖర్ కేసు వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్ రాణిగంజ్ ప్రాంతానికి చెందిన బంగారం వ్యాపారి వికాస్ కుమార్ జైన్ గత నెల 29న సికింద్రాబాద్ నుంచి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తణుకు వెళుతున్నాడు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నం వద్దకు బస్సు వచ్చేసరికి తన నగల బ్యాగ్ కనిపించలేదు. దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం క్రైం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సంఘటన స్థలంలో సేకరించిన ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. దర్యాప్తు బృందాలకు వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం సమాచారం మేరకు తూర్పుగోదావరి జిల్లా తల్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన అక్కాబత్తుల శ్రీను (35), గుంటూరు జిల్లా సీతానగరం, ఎనగంటి వారి పేటకు చెందిన బొట్టు వెంకటేష్ బట్టు వెంకటేష్ (27), డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామానికి చెందిన పాముల రాకేష్ అలియాస్ పాము (19), అదే గ్రామానికి చెందిన తల్లా కిషోర్ (30)లను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితులు చెడు వ్యసనాలకు బానిసలై డబ్బు కోసం చోరీలకు పాల్పడినట్లు తేలింది. సదరు నిందితులు ఏసీ స్లీపర్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులను టార్గెట్ చేసుకొని వారి బ్యాగులను దొంగిలించినట్లు సీఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.23 లక్షల విలువైన 234 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనకు కృషి చేసిన క్రైం సిబ్బందిని సీఐ అభినందించారు. సమావేశంలో క్రైమ్ ఎస్సై ఎస్.శ్రీనివాస్, గుంటుపల్లి సెక్టార్ విజయలక్ష్మి, క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ డి ఏ ప్రిన్సిపాల్ గా మనోజ్ కుమార్




**నూజివీడు అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జి ఎం హెచ్ హాస్పిటల్, మేటాస్ నర్సింగ్ కాలేజ్,సెవెంత్ డే అడ్వెంటిస్ట్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలలో పర్యటించిన మేటాస్ సీఈవో అనిల్ కుమార్.అన్ని సంస్థల ప్రతినిధులతో కలిసి సంస్థల నిర్వహణ పనితీరు అక్కడ సమస్యలు అన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఈవో సమక్షంలో ఇప్పటివరకు జిఎంహెచ్ హాస్పటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పనిచేసిన ప్రసంగి సూరత్ కి బదిలీ కావడంతో నూతన అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్గా డాక్టర్ బాధ్యతలు స్వీకరించారు అదేవిధంగా నూజివీడు సెవెంత్ డే అడ్వెంటిస్ట్ స్కూల్ ప్రిన్సిపాల్గా పనిచేసిన తిరుపతిరావు బదిలీ అవ్వడంతో ప్రిన్సిపాల్ గా నేడు మనోజ్ కుమార్ బాధ్యతల స్వీకరించగా,ఇప్పటివరకు జిఎంహెచ్ హాస్పిటల్ నర్సింగ్ సూపర్డెంట్ గా పనిచేసిన డి.యువ అంజలిన్ రిటైర్మెంట్ కి దగ్గరవడంతో నూతన నర్సింగ్ సూపర్డెంట్గా వై.యాని నీ నియమించారు. అనంతరం మేటాస్ సీఈవో అనిల్ కుమార్ మాట్లాడుతూ సంస్థలో ఉన్న ప్రతిఒక్కరి కలుపుకుని ముందుకు వెళ్తానని మేటాస్ అభివృద్ధికి కృషి చేస్తానని ఇప్పటికే నూజివీడు జిఎంహెచ్ హాస్పిటల్ లో ఆర్థోపెడిక్,పిరియాడిక్,,గైనకాలజీ,పల్మనాలజిస్ట్, ఐ డాక్టర్ వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు ఉన్నారని త్వరలోనే మరికొంతమంది డాక్టర్లను నియమిస్తామని హాస్పిటల్ లో త్వరలో డయాలసిస్ యూనిట్,ఒక గ్లూకోమా సెంటర్ కూడా ప్రారంభించే ఆలోచన చేస్తున్నామని అంతే కాకుండా నూజివీడు నియోజకవర్గంలోని గ్రామాల్లోని వృద్ధుల కోసం ప్రత్యేక వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి వారికి వైద్య సేవలతో పాటు అన్ని సదుపాయాలు కల్పించినట్లు ఏర్పాట్లు చేస్తామని,ఇప్పటికే గ్రామాలలో వైద్య పరంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇప్పటివరకు ఈ గిఫ్ఫర్డ్ మెమోరియల్ హాస్పిటల్ ఇక్కడ సేవలందించడం మొదలెట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని వచ్చే సంవత్సరం ఇక్కడ భారీగా 100 సంవత్సరాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్థసారథి, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వ,టిడిపి నేత కాపా శ్రీనివాస్ రావు**



**నూజివీడు: అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేత కాపా శ్రీనివాసరావు లు మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన అనేక సంస్కరణతో నిరుపేదలు అన్ని విధాలుగా లబ్ధి పొందుతున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టిందని, అయినప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. దేశంలో మన ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చిన జీఎస్టీ నూతన స్లాబ్ విధానంతో దేశ వ్యాప్తంగా రైతులు, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. అనంతరం సూపర్ జీఎస్టి, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో మంత్రి పార్థసారథి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారన్నారు.




# గిరి బలిజ జీ ఓ 5 స్టేటస్ కో ను స్వాగతించి న రాష్ట్ర కాపు జేఏసీ

**జీ ఓ 5 పూర్తిగా రద్దు చేయాలనీ డిమాండ్ చేసిన చందు జనార్ధన్**
**జీ ఓ 7 ను తెచ్చిన సీఎం. డిప్యూటీ సీఎం, నారా లోకేష్, సానా సతీష్ కు ధన్యవాదాలు - జేఏసీ**
**కాపు బలిజ వర్గ సమస్య లను తీర్చాలని డిమాండ్ చేసిన. జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్**




**విజయవాడ..అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దొమ్మరులను గిరి బలిజ గా మార్చి ప్రభుత్వం ఇచ్చిన జీ ఓ నెంబర్ 5 పై స్టేటస్ కో ఇచ్చి జీ ఓ 7 ను ఇవ్వడాన్ని రాష్ట్ర కాపు జె ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్ స్వాగతి స్తూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కాపు జేఏసీ శుక్రవారం విజయవాడ లో ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో చందు జనార్దన్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పెద్దలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి వర్యులు టీడీపీ అది నేత నారా లోకేష్ , బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత , ఆశాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ గారికి, రాజ్య సభ సభ్యులు సానా సతీష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గిరి బలిజ పేరు తో బలిజ, కాపు వర్గాలను అవమానించారని, కులం చాలా అవమానానికి గు రయ్యిందని చందు జనార్దన్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మీడియా సమావేశం లో ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్, కడప జేఏసీ నాయకులు సమతం రాము, చందు భావనా రాయణ, కేటీనీడు భాస్కర్, రాధా రంగా మిత్రమండలి ముళ్ళపూడి నాగేశ్వరరావు, సుంకర సాంబశివరావు, చందు భావన్నారాయ, పంచకర్ల రాంబాబు, ఆటో నగర్ అధ్యక్షులు రాజనాల బాబ్జి,తోట సంబశివరావు,కొండి శెట్టి రాజేంద్ర, ప్రయివేట్ స్కూల్స్ సంగం అధ్యక్షులు సాయి, రాష్ట్ర సెక్యూరిటీ అధ్యక్షులు సుమన్, కంది నాయుడు, పెన్నేరు దామోదర్, కటకం ధర్మారావు, గంటా సాయి వరప్రసాద్,ఎర్రం శెట్టి అంజిబాబు,ఆకుల తిరుమల రావు, జొన్న రాజేష్,,వెంకట, నానాజీ,పురం శెట్టి బాబ్జి, కుటుంబరావు పాల్గొన్నారు

# శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణంలోని బొడ్డురాయి మార్కెట్ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారి భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బోలియో శెట్టి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మ వారి ప్రసాదాలు అందజేశారు.

# నియోజకవర్గ రియల్ ఎస్టేట్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా రాంబాబు.



**జగ్గయ్యపేట అక్టోబర్ 3 (వార్త ప్రభ)** నియోజకవర్గ రియల్ ఎస్టేట్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వీర్ల రాంబాబు, ఉపాధ్యక్షుడిగా చిలకల్లు గ్రామానికి చెందిన సంపతి రామయ్య, జనరల్ సెక్రటరీగా పట్టణం కి చెందిన గద్దం రాంబాబు యాదవ్ ని నియోజవర్గ రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఆర్టీసీ కాలనీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో బుధవారం ఉదయం ఏర్పాటుచేసిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సమావేశంలో అన్ని గ్రామాల నుండి సుమారు 150 మంది ఏజెంట్లు పాల్గొని కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఏజెంట్లు మాట్లాడుతూ నియోజకవర్గ ఏజెంట్ల అభిప్రాయం మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ కమిటీ భవిష్యత్తులో ఏజెంట్లకు రావాల్సిన సంక్షేమ ఫలాలు, హక్కులు, సమస్యలపై పరిష్కారం దిశగా పనిచేస్తుందని తెలియజేశారు. మరియు ఈ కమిటీ జాయింట్ సెక్రటరీగా షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన సైదా, ట్రెజరర్ గా గారవరం గ్రామానికి చెందిన కాసినిడి బుజ్జిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జగ్గయ్యపేట పట్టణం కి చెందిన సయ్యద్ ఆరిఫ్, గౌరవ అధ్యక్షులుగా అప్పన కాశయ్యా, భాష, జయరాజు, మస్తాన్ లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎల్ ఎన్ సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ గా సిద్దినేని నాగ లంకేశ్వరరావు, సభ్యులుగా మంగోల్లు గ్రామం నుంచి జెట్టి శీను, హరి. తిరుమలగిరి గ్రామం నుంచి శీలం వాసు, మగినం రమేష్, చిన్న మెట్టు ఏడుకొండలు( చిన్న). చిలకల్లు నుండి మంగళ బిక్షం, షేర్ మహమ్మద్ పేట గ్రామం నుండి జానీ, జగ్గయ్యపేట పట్టణం నుండి కంబాల ఫణి, మహంకాళి అనిల్, మల్కాపురం బాబు నియమితులయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఏజెంట్లు పాల్గొన్నారు.

# వరదలతో పోరాటం - ప్రణాళికే ఏకైక ఆయుధం

**(సి.హెచ్.ప్రతాప్)**

మన దేశంలో సహజ విపత్తులు తరచూ సంభవిస్తున్నాయి. వాటిలో వరదలు ప్రతి ఏడాది పెద్ద నష్టాన్ని మిగులుస్తున్న విపత్తులలో ముఖ్యమైనవి. వర్షాకాలం ప్రారంభమైనప్పుడల్లా వరదల ముప్పు మళ్లీ మన ముందుకొస్తుంది. వర్షాలు సహజమైనవి, జీవనానికి అవసరమైనవి. కానీ అవి అదుపు తప్పితే భయంకరమైన నాశనాన్ని సృష్టిస్తాయి. మానవజీవనాన్ని, ఆస్తులను, వ్యవసాయాన్ని, పంటలను, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తూ ఆర్థికంగా, సామాజికంగా తీవ్రమైన నష్టాలు కలిగిస్తాయి. అందుకే వరద నివారణ ప్రణాళిక అనేది ఇక తప్పనిసరి అవుతుంది. ఇటీవలి కాలంలోనే దేశంలోని అనేక ప్రాంతాలు వరదలతో వణికాయి. మహారాష్ట్రలోని మరాఠవాడ ప్రాంతం జూన్ 2025 నుండి వరదలతో మునిగిపోయింది. ఇప్పటివరకు 104 మంది మరణించగా, 32 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వేలాది మంది నిరాశ్రయులై ఉపశమన శిబిరాల్లో ఉండాల్సి వచ్చింది. హైదరాబాద్‌లో 2025 సెప్టెంబర్ 27న మూసీ నది ఉధృతంగా ప్రవహించి, చాదర్‌ఘాట్, ముసారాంబాగ్, అఫ్జల్‌గంజ్ ప్రాంతాలు నీటమునిగాయి. 700 మందిని రక్షక సిబ్బంది బయటకు తీసుకురావాల్సి వచ్చింది. ఇళ్లలో నీరు చేరి, చిన్న వ్యాపారులు, దినసరి కూలీలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కర్ణాటకలోని కలబుర్గి జిల్లాలో వరదల కారణంగా 85 గ్రామాలు ముంపుకు గురయ్యాయి. 6,600 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. రోడ్లు తెగిపోవడం, విద్యుత్ సరఫరా ఆగిపోవడం వంటి సమస్యలు మరింత కష్టాలు తెచ్చాయి. మరోవైపు, మహారాష్ట్రలోని పాల్ఘర్ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల గ్రామాలు ముంపులో చిక్కుకుని, వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. అదే సమయంలో ఉత్తరాఖండ్‌లోని ఉత్తర్కాశి జిల్లాలో 2025 ఆగస్టు 5న చోటు చేసుకున్న క్లౌడ్‌బర్స్ట్ కారణంగా భారీ వరదలు సంభవించాయి. 5 మంది మృతి చెందగా, 50 మందికి పైగా అదృశ్యమయ్యారు. అనేక ఇళ్లు, దుకాణాలు, హోటళ్లు నేలమట్టమయ్యాయి. ఈ సంఘటనలన్నీ మనకు ఒక స్పష్టమైన పాఠాన్ని చెబుతున్నాయి %-% వరదల నియంత్రణకు దీర్ఘకాల ప్రణాళిక అవసరం. కేవలం తాత్కాలిక సహాయ చర్యలు సరిపోవు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు బలోపేతం చేయాలి. నదుల తీరప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను నివారించాలి. వర్షపు నీరు ఆవిర్భావం చెందే సహజ వనరులను %-% చెరువులు, కుంటలు, వాగులను కాపాడాలి. వర్షపు నీటిని నిల్వచేసే రిజర్వాయర్లు, రక్షణ గోడలు, కాలువలు సరైన పద్ధతిలో నిర్మించాలి. అలాగే పట్టణ ప్రణాళికలో డ్రైనేజ్ వ్యవస్థకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి. మానవ నిర్లక్ష్యం వల్ల సహజ జలమార్గాలు మూసుకుపోవడం, చెత్తతో నిండిపోవడం వలన వరదలు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ సమస్యను నివారించాలంటే ప్రజల అవగాహన కూడా చాలా ముఖ్యం. ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి సహకరించాలి. వరదల వల్ల కలిగే నష్టం కేవలం ప్రస్తుతానికి మాత్రమే పరిమితం కాదు. పంటలు దెబ్బతినడం వలన రైతులు అప్పుల బారిన పడతారు. రోడ్లు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థలు ధ్వంసమవడం వలన దీర్ఘకాలిక ఆర్థిక నష్టం సంభవిస్తుంది. ఒకవైపు బిలియన్ల రూపాయల నష్టం సంభవిస్తుంటే, మరోవైపు మానవజీవన నష్టం అనిర్వచనీయమైనది. అందుకే వరద నివారణ ప్రణాళిక ఒక శాశ్వత విధానం కావాలి. శాస్త్రీయ విధానాలు, ఆధునిక సాంకేతికత, స్థానిక జ్ఞానం ఇవన్నీ కలిపిన సమగ్ర దృష్టికోణం అవసరం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, పౌరులు అందరూ కలిసే ఈ సవాలు ఎదుర్కొనే మార్గం ఉంది. లేకపోతే వరదలు ప్రతి సంవత్సరం ఒకే దృశ్యాన్ని పునరావృతం చేస్తూ ప్రజల జీవితాలను సంకటంలోకి నెడుతూనే ఉంటాయి. మొత్తం మీద, సహజ విపత్తులు మన నియంత్రణలో ఉండకపోయినా, వాటివల్ల కలిగే నష్టాన్ని తగ్గించుకోవడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. సమర్థవంతమైన వరద నివారణ ప్రణాళికలు ఈ రోజే రూపకల్పన చేసి అమలు చేస్తేనే రేపటి తరాలు సురక్షితంగా ఉంటాయి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్



**ముదినేపల్లి అక్టోబర్ 3 (వార్తా ప్రభ)**ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు,బత్తుల చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు ముదినేపల్లి వి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు శివ దుర్గ పవన్ హారతిలకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ వేడుకలో వైయస్సార్సీపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి %ఉ% ముదినేపల్లి మండల ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు (రాము), కొర్రగుంటపాలెం సర్పంచ్ పేరం రామకృష్ణ, జిల్లా సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రంగిశెట్టి నరసింహారావు (కొండా), కొర్రగుంటపాలెం మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అచ్యుత రాంబాబు, బేతు రాజా తదితరులు పాల్గొన్నారు.



దసరా పురస్కరించుకొని పంజాగుట్ట ఏసిపి మురళీకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ **వార్తా ప్రభ, జూబ్లీహిల్స్**

# దేశం కోసం అహరహం పరితపించిన మహనీయుల బాట మనకు ఆదర్శప్రాయం..

**-జాతిపిత మహాత్మా గాంధీ.. మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**





**గుడివాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ఉప ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ఇలాంటి జాతి నేతల త్యాగనిరతి మనందరికీ స్ఫూర్తి దాయకం కావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ సెంటర్ లోని గాంధీ మండపంలో గల మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహాలకు ఎమ్మెల్యే రాము ఖద్దరు మాలలు, పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, పండ్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహ న్రావు, డా॥ జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, కంచర్ల సుధాకర్, ఈ.ఓ. యార్లగడ్డ వాసు, చైర్మన్ సాయన రాజేష్, టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, గోకవరపు సునీల్, నిమ్మగడ్డ సత్యసాయి, కోటి, ఆదినారాయణ, ఏడుకొండలు, వరప్రసాద్, ఆర్.కె. శైలజ చౌదరి, మానవతా స్వచ్ఛంద సంస్థ పెద్దలు దండమూడి సీతారామస్వామి, పాండు పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ పురపాలక సంఘం నందు.. :** గురువారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పురపాలక సంఘ కమిషనర్ ఎస్.మనోహర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వై. ఏసుబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎల్.ఎస్ అప్పారావు, శివలక్ష్మి, పి.లావణ్య మరియు ఇతర పురపాలక సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. :** గురువారం మహాత్మా గాంధీ 156, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిలా 121వ జయంతి సందర్భంగా మార్కెట్ సెంటర్ లోని గాంధీ మండపం లో తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పి ంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి. దండమూడి సీతారామస్వామి, మెరుగుమాల బ్రహ్మయ్య, బచ్చు రాధాకృష్ణ, సాంబశివరావు, వీర లక్ష్మ య్య, శ్రీనివాస రావు, నాగేశ్వర శర్మ, వీరమాచినేని శైలజ, బేతు ఆండాలు, చల్లా ఈశ్వరీ దేవి, నత్తభూలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మానవతా గుడివాడ శాఖ ప్రధమ అధ్యక్షులు గుత్తా రమేష్ కన్నుమూత

**● మానవతా రాష్ట్రస్థాయి, ఉమ్మడి జిల్లాలకు చెందిన మరియు గుడివాడ శాఖ ప్రతినిధుల ఘన నివాళులు..**

**మానవత సభ్యుల పర్యవేక్షణలో కుటుంబసభ్యుల సహకారంతో గుత్తా రమేష్ కళ్ళు 'ఐ' హాస్పటల్ కు డొనేట్..**





**గుడివాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** గురువారం తెల్లవారుజామున మానవతా గుడివాడ శాఖ ప్రధమ అధ్యక్షులు, రిటైర్డ్ ఎం.ఇ.ఓ గుత్తా రమేష్ స్వర్గస్థులైనారు. ఉదయం గుడివాడ మానవతా శాఖ కార్యవర్గసభ్యులు ఆయన పార్థీవ దేహానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్, ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ గుత్తా రమేష్ చేసిన సేవలను కొనియాడారు. గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి తనదైన శైలిలో రమేష్ పై పాట పాడారు. విద్యానిధి కమిటీ డైరెక్టర్ ఉప్పలపాటి మారుతీ ప్రసాద్, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు లు ఉదయం నుండి అంతిమయాత్ర వరకు పూర్తిగా ఉండి జరగవలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యవర్గసభ్యులు ఘంటా చంద్రశేఖరరావు పర్యవేక్షణలో కుటుంబసభ్యుల సహకారంతో రమేష్ కళ్ళు ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పటల్ కు డొనేట్ చేశారు. సజీవంగా వున్నప్పుడు ఎన్నో సేవాకార్యక్రమాలు చేసి, ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన రమేష్ చనిపోయిన తరువాత కూడ కండ్లను దానమిచ్చి అమరజీవి అయ్యారు. ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, సెక్రటరీ జన్యావుల సత్యనారాయణ, కోశాధికారి అన్నపురెడ్డి గోపీరెడ్డి, జంక్షన్ మానవతాశాఖ కార్యవర్గసభ్యులు పొట్లూరి వెంకట శేషాచలం, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, కార్యదర్శి నందమూరి పద్మజ, డైరెక్టర్స్ ముక్తినేని రంగారావు, గుత్తా నళిని, కన్వీనర్, ఉప్పలపాటి మారుతీప్రసాద్, కార్యవర్గసభ్యులు సామినేని రామమోహనరావు, సభ్యులు గుత్తా రాంప్రసాద్, పూర్ణేందిర, అడ్వకేట్స్ యాండ్రపు రవీంద్రనాద్, రవి, సభ్యులు దానబోయిన సత్యనారాయణ, డైరెక్టర్ పిన్నమనేని రామచంద్రరావు, ఇంకా అనేక మంది సభ్యులు అంతిమయాత్రలో పాల్గొని ఘననివాళులు అర్పించారు.

# ప్రతి ఒక్కరు ప్రాచీన వైద్యాన్ని ప్రోత్సహించాలి

**-మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి..**



**గుడివాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ప్రాచీన వైద్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాద రావు పేర్కొన్నారు. స్థానిక పుల్లలపాడు వంతెన వద్ద వడ్లూరు అనువ ంశిక ఎముకల వైద్యశాలను ఆయన ప్రారంభించారు. అనువంశిక ఎముకల వైద్యశాల వైద్యులు సాగిరాజు ఉదయభాస్కరరాజుకు సూచన చేస్తూ ప్రాచీన వైద్య ఉనికిని కోల్పోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని ముఖ్యంగా పేద ప్రజలకు సేవ చేసేలా ఉండాలని సూచించారు. వైద్యం దినదినాభివృద్ధి చెందుతోందని ఆ వెనకే ఖరీదయ్ పోతోన్దన్నారు. విరిగిన ఎముకలకు ఆపరేషన్లు వచ్చిన తరుణంలో కూడా ప్రాచీనతతో కూడిన కట్లు వైద్యంతో ఘన విజయాలతో ముందుకు సాగుతున్న సాగిరాజు ఉదయభాస్కరరాజు అభినందనీయుడని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు గోర్జి సత్యనారాయణ, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ నాయకులు వల్లభనేని లక్ష్మీ కృష్ణ వరప్రసాద్, దొప్పలపూడి రవికుమార్ ఆర్ఎంపి సంఘ నాయకులు నండూరి ఉమాశంకర్, కోలా వెంకటేశ్వరరావు, గుదే నాగ చంద్ర శేఖర్, మేడూరి రమేష్ బాబు, పంగా ఎర్రన్నాయుడు, చల్లా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారిచే ఘనంగా సాయిబాబా పూజాలు..



**గుడివాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** శ్రీ షిరిడి సాయిబాబా వారు శివైక్యము చెందిన సందర్భముగా శుక్రవారం గీత భవన్ రోడ్ లో శ్రీ ద్వారకా సాయి సేవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమము భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజలు చేసి బాబా వారి భక్తి గీతాలు మరియు విష్ణు సహస్రనామము మురళీకృష్ణ కోలాట బృందం రమ్య రెడ్డి ఆధ్వర్యంలో ఆలపించి భక్తులందరూ కోరస్ ఇస్తుండగా బాబా వారికి ఘనముగా హారతులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా భక్తులందరూ విచ్చేసి బాబా వారికి పండ్లు ఫలహారాలతో నైవేద్యం పెట్టడం జరిగినది. తరువాత శ్రీ ద్వారకా సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము 300 మందికి చేయడం జరిగినది. పై కార్యక్రమాల్లో శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు, కన్వీనర్ సురా బత్తుల వెంకటలక్ష్మి మరియు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో పుష్పశయ్య అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు..



**గుడివాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** వైభవోపేతంగా ముగిసిన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు.. గుడివాడ పట్టణంలోని దేవాలయాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు విజయదశమి పర్వదినం నాటితో వైభవోపేతంగా ముగిశాయి. ఉత్సవ వేడుకలు ముగియడంతో దేవాలయాల్లో పుష్పశయ్య అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శమిస్తున్నారు.

# అలరించిన రాజబాబు భక్తి సంగీత గీతాలాపన





**విజయవాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వాముల వారి దేవస్థానం లో విజయదశమి నాడు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లోభాగంగా ఆకాశవాణి గాయకులు కరక రాజుబాబు ప్రదర్శించిన" భక్తి సంగీత గీతాలాపన" ట్రాక్ షో పోటెత్తిన భక్తులను విశేషంగా అలరించింది. దేవస్థాన అధికారులు, గాయకులు రాజుబాబు ను అభినందిస్తూ, నగదు పారితోషికంతో పాటు ప్రశంసాపత్రాన్ని, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని,జ్ఞాపికను అందించి,దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

# జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ప్రయోజనం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-జీఎస్టీ తగ్గింపుతో రైతులకు కలిగే ప్రయోజనాలపై వ్యవసాయ శాఖ అవగాహన సమావేశం..**



**గుడివాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ఇటీవల వ్యవసాయశాఖ పరికరాలపై జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుల వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలపై స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో జరిగిన అవగాహన సమావేశంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు తదితరాల ధరలు తగ్గుతాయన్నారు. జీఎస్టీ తగ్గింపును రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎంతో ప్రయోజనకరమైన జీఎస్టీ విధానాన్ని అందరికీ అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ట్రాక్టర్ల టైర్లు, ఇతర సామగ్రిపై 18 శాతం జీఎస్టీ ఉండేదని, దానిని 5 శాతానికి తగ్గించినట్లు చెప్పారు. ఈ విషయాలను రైతులకు తెలియజేసి జీఎస్టీ తగ్గింపును సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే రాము అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, వెటర్నరీ జెడి ఎన్ సిహెచ్ నరసింహారావు, డిడి అగ్రికల్చర్ మనోహర్రావు, వెటర్నరీ మరియు వ్యవసాయ శాఖ, పనుల శాఖ అధికారులు అధికారులు శ్రీనివాసరావు, జ్యోతి రమణి, జగదీష్ బాబు, కవిత, సునీత శర్మ, ప్రసాద్, రెవెన్యూ మరియు మండల పరిషత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పి4 స్ఫూర్తితో గుడివాడలో తొలి ఐటి కంపెనీ ప్రారంభం

**● 100 సిట్టింగ్ కెపాసిటీతో ఆపరేషన్స్ ప్రాంచించిన ప్రిన్స్ స్టన్ ఐటీ సర్వీసెస్..**

**ఐటీ కంపెనీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



**గుడివాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో తొలి ఐటి కంపెనీ దసరా పర్వదినాన ప్రారంభమయ్యింది. 100 సిట్టింగ్ కెపాసిటీతో ప్రిన్స్ స్టన్ ఐటీ సర్వీసెస్ సంస్థ ఆపరేషన్స్ గుడివాడలో ప్రారంభం అయ్యాయి. శ్రీరాంపురంలో ఏర్పాటు చేసిన ఐటీ సర్వీసెస్ కంపెనీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ఐటీ రంగంలో విజయవంతంగా కొనసాగుతున్న మిత్రుడు రవి సొంత ఊరుపై మమకారంతో గుడివాడలో ఐటీ కంపెనీ ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. గుడివాడలో ఐటీ రంగంలో తొలి అడుగు పడడం తనకు వ్యక్తిగతంగా ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని ఐటి కంపెనీలు గుడివాడలో ఏర్పాటు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. పి.4 స్ఫూర్తితో మరింత మంది ప్రవాసులు గుడివాడలో అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ప్రిన్స్ స్టన్ ఐటీ సర్వీసెస్ సీఈవో కారం శెట్టి రవి మాట్లాడుతూ గుడివాడలో సాఫ్ట్వేర్ ఆపరేషన్స్ ప్రారంభిస్తామని చెప్పగానే ఎమ్మెల్యే రాము ఎంతో ఆనందించి, తనకు సంపూర్ణ సహకారం అందించారన్నారు. ఎమ్మెల్యే రాము ఇచ్చిన మద్దతుతో గుడివాడలో జయప్రదంగా సంస్థను ఏర్పాటు చేయగలిగానని రవి పేర్కొన్నారు. నేడు ఏర్పాటు చేసిన సంస్థ ద్వారా గుడివాడ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన టాలెంటెడ్ గల యువతకు అవకాశాలు ఇస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, నిమ్మగడ్డ సత్యసాయి, పెద్దు శ్రీకాంత్, పట్టణ ప్రముఖులు మాటూరి రంగనాథ్ ఈ కార్యక్రమంలో ఐటి సర్వీసెస్ ప్రతినిధులు, ఉద్యోగులు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమ్మ తల్లి గ్రామోత్సవం



**తోట్లవల్లూరు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** దేవి శరన్నవరాత్రులు వైభవంగా ముగిసాయి. తోట్లవల్లూరు కనకదుర్గ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారి పూజా మండపంలో దసరా పర్వదినం పురస్కరించుకుని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం డప్పు వాయిద్యాలు, డీజే సంగీతం నడుమ అమ్మవారి గ్రామోత్సవం వైభోగంగా జరిగింది. ఆయా కార్యక్రమాలను కమిటీ ప్రతినిధులు నక్క అంజయ్య, కొల్లా శ్రీనివాసరావు, వల్లూరి కిరణ్ కుమార్ తదితరులు పరివేక్షించారు.

# గుడ్లవల్లేరులో నేట్నించి ఉచిత మెగా వైద్య శిబిరం...



**గుడ్లవల్లేరు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరులోని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ కార్పొరేట్, మల్టీ స్పెషాలటీ హాస్పటల్స్లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# శోభాయమానంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం..





**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ అలంకారాలలో విశేష పూజలందుకున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం శోభాయమానంగా జరిగింది.ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి మేళతాళాలతో,మురళీకోలాటాలతో, కళాకారుల కళా ప్రదర్శనలతో అమ్మవారి గ్రామోత్సవం ఆసాంతం పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో నయనానందకరంగా సాగింది.శరన్నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని గ్రామోత్సవం తో భక్తజనులను అనుగ్రహించేందుకు అంగరంగ వైభవంగా తరలివచ్చిన అమ్మవారికి దారిపొడవునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు.

# కొండలమ్మ సన్నిధిలో ముగిసిన దసరా మహోత్సవాలు...





**గుడ్లవల్లేరు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు వైభవోపేతంగా ముగిశాయి. శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, విజయప్రాప్తికి శ్రీ లలితా, రుద్ర హవనములు జరిగాయి. దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్రావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, దేవస్థాన సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, ఎక్స్%-% అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మ కుంకుమ పూజ, హెూమాల్లో పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన పద్మశాలి యువత



**విస్సన్నపేట,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పలు రాష్ట్రాలలో విద్యా వైద్య సాంకేతిక వైజ్ఞానిక రంగాలలో విధులు నిర్వహించే పద్మశాలి యువత విజయదశమి సందర్భంగా విస్సన్నపేట వచ్చిన సందర్భంగా దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ముగ్గురమ్మల మూలపుటమ్మ పెద్దమ్మ అయిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో సుగంధ పరిమళాలు వెదజల్లే రంగురంగుల పువ్వుల దండలతో షడ్ రుచుల ప్రసాదాలతో భక్తిశ్రద్ధలతో వేద పండితుల సమక్షంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.




కృష్ణా జిల్లా, గుడివాడ పట్టణం, మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి నిమిత్తం హైదరాబాద్ వాస్తవ్యులు చలసాని వివేకానంద్, చంద్రావతి దంపతులు రు॥ 10,116/-లు విరాళం దేవస్థానం ఈ ఓ వై. శ్రీనివాసరావు, చైర్మన్ సాయన రాజేష్ లకు అందచేస్తున్న దృశ్యం.. ఈ సంద ర్భంగా ధర్మకర్తలు వీరమాచనేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, విక్కుర్తి పోతురాజు మరియు అర్చకులు వారిని సత్కరించారు.

-గుడివాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :

# అధ్వానంగా మారిన జాతీయ రహదారి@30

● ఇబ్రహీంపట్నం నుంచి మైలవరం పాడవునా రహదారిపై గుంతలమయం ● నిత్యం నరకం చూస్తున్న వాహనదారులు ● తేలికపాటి వర్షాలకే కట్టుబడిపాలెం వద్ద చెరువు ను తలపిస్తున్న జాతీయ రహదారి ● పనుల నాణ్యతపై విమర్శల వెల్లువ







**జి.కొండూరు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నం- ఛత్తీస్‌గఢ్ 30 వ జాతీయ రహదారి అధ్వానంగా మారింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం నుంచి మైలవరం వరకు రహదారిపై 24 కిలోమీటర్ల మేర ఉన్న 30 జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో డొల్లతనం బయటపడుతోంది.జాతీయ రహదారి లో అక్కడక్కడ గుంతలమయంగా మారింది. నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోవడంతోనే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని ఇంజనీరింగ్ నిపుణులు వాపోతున్నారు.గతుకుల రోడ్లపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. జి కొండూరు మండల పరిధిలోని కట్టుబడిపాలెం గ్రామ శివారు ఎన్టీఆర్ కాలనీ సమీపంలో జాతీయ రహదారి చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు.

**పేలవమైన డ్రైనేజీ:** జాతీయ రహదారికి రెండువైపుల పేలవమైన డ్రైనేజీ కారణంగా వర్షపు నీరు రహదారిపైనే రోజుల తరబడి నిలిచి ఉంటున్నాయి.దీంతో రహదారి నాణ్యత దెబ్బతింటుదని ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు.

**రోడ్డు టెర్రర్:** రహదారులపై ప్రయాణించేవారు క్షేమంగా ఇంటికి చేరుకోవాలనుకుంటారు. కానీ నేషనల్ హైవే 30 ప్రయాణికులకు టెర్రర్ పుట్టిస్తోంది. ఇప్పటికే ఈ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయి.ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. కట్టుబడిపాలెం హెచ్ పి సి ఎల్ వద్ద, బి పి సి ఎల్ వద్ద అలాగే కొండపల్లి శాంతి నగర్ డౌన్, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సమీపంలో, జి.కొండూరు బైపాస్ లో పులివాగు వంతెన పైన ఇలా అనేక చోట్ల 30వ జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి.మరోవైపు పినపాక గ్రామ శివారు బి పి సి ఎల్ వద్ద జాతీయ రహదారిపై రెండు వైపులా ఎల్ పి జి గ్యాస్ నింపిన సిలెండర్ల లోడుతో ఉన్న లారీలు, ఆయిల్ ట్యాంకర్ల ను పార్కింగ్ చేయడం వల్ల 30వ జాతీయ రహదారి మరింత ప్రమాదకరంగా మారిందని ప్రయాణికులు గగోలు పెడుతున్నారు. అసలు హైవే 30 మెయింటెనెన్స్ సరిగ్గా లేదంటు న్నారు.అయినా సంబంధిత శాఖ (NH) అధికారులు, పాలకులు నిమ్మకు నిరీత్తినట్లు వ్యవహరిస్తున్నా రని ప్రయాణికులు, వాహన చోదకులు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా నేషనల్ హైవే సంబంధిత అధికారులు స్పందించి 30వ జాతీయ రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు వాహన చోదకులు కోరుతున్నారు.

# వరల్డ్ సెరిబ్రల్ ఫాల్సి డే




**విజయవాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** వరల్డ్ సెరిబ్రల్ ఫాల్సిడేసందర్బంగా శుక్రవారం నాడు సూర్యారావుపేట, నరసింహ నాయుడు వీధిలో గల మిత్ర హాస్పిటల్ నందు జరిగిన విలేకరుల సమావేశం లో ప్రముఖ చిన్నపిల్లల ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె దుర్గా నాగరాజు మాట్లాడుతు గత 15 సంవత్సరాలుగా సెరిబ్రల్ ఫాల్సి తో బాధపడే చిన్నారులకు ఉచిత వైద్యం అందించినట్లు తెలిపారు . ఈ నెల అక్టోబర్ 6వ తేదీన సెరిబ్రల్ ఫాల్సి ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు నందు సెరిబ్రల్ ఫాల్సి నడవలేనివారికి, నడకలో వత్యాసం ఉన్న చిన్నారులకు, కాలు, చేయి వంకర కలిగిన చిన్నపిల్లలకు, పుట్టుకతో అంగవైకల్యం ఉన్న చిన్నారులకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అంగవైకల్యం కలిగినవారిని ప్రేమగా చూడాలని, అవమాన పరచకూడదని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రిజిస్ట్రేషన్ పొందిన పేషెంట్స్ లకు ఉచిత వైద్యం లభిస్తుందని తెలిపారు. ప్రముఖ యురాలాజిస్ట్ డాక్టర్ సతీష్ మద్రివాడ మాట్లాడుతు సెరిబ్రల్ ఫాల్సితో బాధపడేవారికి ఖచ్చితంగా యూరాలజి సమస్యలు సంభవిస్తాయని, ఇటువంటి వారికి అందుబాటులో మిత్ర హాస్పిటల్ నందు ఆధునిక వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ సౌకర్యం కలదని, అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల కాష్ లెస్ సదుపాయం అందిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్స్ కొరకు 90889 39495, 91103 66244 నంబర్ల నందు సంప్రదించగలరు అని పేర్కొన్నారు. అనంతరం వివరాలు తెలిపే కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ విలేకరుల కార్యక్రమములో ఫీజియోథెరఫిస్ట్ డాక్టర్ వర్షిణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులకు ప్రత్యేక మిషన్ ప్రారంభం




**కాకినాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలోని రోడ్లపై ఏర్పడిన గుంతలను సమర్థవంతంగా పూరించి,దెబ్బతిన్న రహదారులను మరమ్మతు చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన మిషన్ ప్రారంభోత్సవం శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టరు షాన్మోహన్ సగిలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు పేరబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, నగర పాలక సంస్థ కమిషనర్ భావన తదితరులు పాల్గొని మిషన్‌ను ప్రారంభించారు. సుమారు ?1.5 కోట్లు విలువ చేసే ఈ ఆధునిక యంత్రాన్ని వినియోగించి కాకినాడ నగరంలోని రోడ్ల మరమ్మతు పనులను చేపడతామని కలెక్టరు షాన్మోహన్ తెలిపారు. పాట హెూల్ బస్టర్ సంస్థ ప్రతినిధి విలాస్ జలాన్ ఈ మిషన్ పనితీరును ప్రజాప్రతినిధులకు వివరిస్తూ %-% తరుచుగా గుంత ప్రాంతాన్ని శుభ్రం చేయడానికి ఎయిర్ కంప్రెషర్లు,ఎమల్షన్ / తారు ట్యాంకులు, అగ్రిగేట్ బిన్లు,అలాగే స్విఫ్ట్ ఆపరేషన్ కోసం ఆటోమేటిక్ స్ప్రే, స్యాచింగ్ సిస్టమ్స్ వంటి ఆధునిక సౌకర్యాలు ఇందులో అమర్చబడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా, కార్పోరేషన్ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్,డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఎస్.ఇ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ పృద్వి చరణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా పండుగ సందర్భంగా జమ్మి పూజ

-పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** దసరా పండుగ పురస్కరించుకొని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ యావత్ భారతావనికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేతాజీ నగర్ కాలనీలో శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ శివ నాగేంద్ర స్వామి ఆలయంలో ఘనంగా శమీ పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, కాలనీ ఉపాధ్యాయులు రాయుడు, కే నరసింహ యాదవ్, తెలుగు భాష ముదిరాజ్, అన్నదొర, రాములు నాయక్, బాలరాజ్ నాయక్, సురేష్, కుమార్ నాయక్, బెరి శ్రీనివాస్ యాదవ్, బేరి చంద్రశేఖర్ యాదవ్,సత్తెమ్మ, చిట్టెమ్మలాల్ రెడ్డి, అనురాధ, సంధ్య, కాలనీ పెద్దలు మహిళలు, యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

## తుపాకీ బుల్లెట్ తో గాయపడిన వ్యక్తికి శస్త్ర చికిత్స



**కాకినాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** గంగవరం మండలం చిన్నగార్ల పాడుకు చెందిన 31 సంవత్సరాల ఒక వ్యక్తికి సెప్టెంబర్ 25వ తేదీన కోతులను బెదిరించే నాటు తుపాకీ ప్రమాదవశాతు పేలి, బుల్లెట్ అతని ఎడమ వైపు ఛాతీ నుండి ఊపిరితిత్తులలోనికి చొచ్చుకుపోయింది.తక్షణమే సమీపాన ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసి,రోగి ప్రాణాపాయస్థితి ఉన్నందున మెరుగైన చికిత్స కొరకు వెంటనే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు.ఆరోజు రాత్రి 8 గంటల సమయంలో కాకినాడ జీజీహెచ్ కు రాగా, తక్షణమే రోగిని పరీక్షించిన వైద్యులు డా. కిరణ్,డా.రవి కిరణ్,డా. నరేష్ తో కూడిన వైద్య బృందం,వెంటనే శాస్త్ర చికిత్స చేసి బుల్లెట్ తియ్యడం జరిగింది. ఆ తరువాత పేషెంట్ ను ఐసియుకి తరలించి, మెరుగైన వైద్యం అందించారు.ప్రస్తుతం అతను పూర్తిగా కోలుకొని ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు.రోగి ప్రాణాలు కాపాడిన వైద్య బృందానికి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ .లావణ్య కుమారి, ప్రిన్సిపల్ డా.విష్ణు వర్ధన్ అభినందించారు.

## తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ పిలుపు

**అమరావతి, అక్టోబరు 3 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమన్వయంతో ముందుకు సాగాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో తన కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉభయ రాష్ట్రాల అభివృద్ధి విషయంలో ఒకరికొకరు ఆటంకాలు కలిగించకూడదని సూచించారు. ఎన్ని సమస్యలు వచ్చినా పరస్పరం పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అలయ్'-బలయ్'తో తెలుగు ప్రజలంతా కలిసి ఉండే వాతావరణం నిర్మాణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు

● జగన్ పాలనలో 26 మంది బీసీలను హత్య చేశారు. ● 750 మంది బిసిలపై తప్పుడు కేసులు పెట్టారు.. ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



**అమరావతి,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వైసీపీకి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని మరోసారి రుజువు అయిందని వైసీపీ నాయకులు అధికారంలో లేకపోయినా పాత తీరును మార్చుకోకుండా అదే అరాచక ధోరణిలోనే కొనసాగిస్తున్నారుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. అమరావతిలో శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి 11 సీట్లు మాత్రమే ఇచ్చి బుద్ధి చెప్పినా ఇప్పటికీ అదే క్రూరత్వాన్ని ప్రదర్శిస్తున్నారని జగన్ రెడ్డి పాలనలో బీసీలు, ఎస్సీలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు హత్యలు విపరీతంగా జరిగాయని ఆయన విమర్శించారు. జగన్ పాలనలో ఐదు సంవత్సరాల కాలంలోనే 26 మంది బీసీలను హత్య చేసి, 750 మందిపై తప్పుడు కేసులు, 2,500 మందిపై దాడులు జరిగాయని స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్, చంద్రబాబు కేటాయించిన 34 శాతం రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించి, 16,800 మందిని రాజ్యాంగబద్ధ పదవులకు దూరం చేశారని ఆయన విమర్శించారు తెలుగుదేశం పార్టీ జెండాను బలంగా మోస్తున్నాడనే కసితో బీసీ వర్గానికి చెందిన చంద్రయ్యను దారుణంగా హత్య చేశారని "వైసీపీని ధిక్కరించే దమ్ముందా? ఊర్లో టీడీపీని నడిపించేత మగాడివా?" అంటూ కత్తులతో పొడిచి, బండరాళ్లతో కొట్టి చంపేశారని ఆయన విమర్శించారు చంద్రయ్య కుమారుడు వీరాంజనేయులు తన తండ్రిని చంపవద్దని వేడుకున్నా, ప్రత్యర్థులు కనికరించలేదని వైసీపీ పాలనలో ఈ హత్య కేసును పోలీసులు నీరుగార్చి, వ్యక్తిగత కక్షలతో జరిగిందని అని వక్రీకరించారని ఆయన విమర్శించారు ప్రధాన నిందితులు బెయిల్‌పై బయట తిరుగుతుండగా హత్య రాజకీయాలకు వైసీపీ ఆశ్రయం ఇచ్చిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, పార్టీ కోసం ప్రాణాలు అర్పించిన చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేయాలని నిర్ణయించిందని. ఈ కేసును సీఐడీకి అప్పగించిందని చంద్రయ్య కుమారుడు వీరాంజనేయులుకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని మండలిలో బిల్లును పెట్టిందని శాసనమండలిలో బొత్స సత్యనారాయణ చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇవ్వకూడదని అడ్డుకోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఈ వ్యతిరేకత వెనుక జగన్ లేదా పిన్నెల్లి సోదరుల ఆదేశాలున్నాయా? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు చంద్రయ్య బీసీ వర్గానికి చెందినవాడని కారణంగానే వ్యతిరేకించారని. ఇది బీసీల ఆత్మగౌరవానికి పెద్ద దెబ్బ బీసీ కుటుంబానికి ఉద్యోగం ఇవ్వడాన్ని అడ్డుకుంటూ తమవారికి మాత్రం సౌకర్యాలు కల్పించడం వైసీపీ ద్వంద్వ వైఖరిని చూపిస్తుందని ఆయన విమర్శించారు ఉదాహరణకు పల్నాడులో అరాచకాలు చేసిన పిన్నెల్లి సుందరరామిరెడ్డిని నక్సలైట్లు హతమార్చినప్పుడు, వైఎస్ ప్రభుత్వం అతని కుటుంబానికి వెంటనే ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు కానీ బీసీ వర్గానికి చెందిన చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇవ్వడాన్ని మాత్రం వైసిపి నాయకులు అడ్డుకున్నారని ఆయన విమర్శించారు బడుగు, బలహీన వర్గాలపై ద్వేషంతో వ్యవహరించడం, బీసీల ఎదుగుదలను అడ్డుకోవడం వైసీపీకి వికృత క్రీడగా మారిందని బీసీల పట్ల చిత్తశుద్ధి లేని పార్టీగా వైసీపీ చరిత్రలో నిలిచిపోయిందని ఆయన విమర్శించారు. ఇకనైనా వైసీపీ తన దుర్మార్గపు ధోరణిని విడిచిపెట్టకపోతే ప్రజలు తరిమి తరిమి కొడతారని పాతర్ల రమేష్ తెలిపారు

## సానా సతీష్ బాబు ప్రజా దర్బార్ కు విశేష స్పందన



**కాకినాడ రూరల్,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** సామర్లకోట మండలం కొప్పవరం గ్రామంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా దర్బార్ కార్యక్రమాలకు ప్రజలు విశేష స్పందన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం జరిగిన 24వ ప్రజా దర్బార్‌లో స్వయంగా ఎంపీ సానా సతీష్ బాబు పాల్గొని, జిల్లాలోని నలుమూలల నుండి తరలివచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు.ఇల్లు స్థలాలు, వృద్ధాప్య పించన్లు, దివ్యాంగుల పించన్లు, సిఎం రిలీఫ్ ఫండ్, ఉపాధి అవకాశాలు వంటి అంశాలతో పాటు అనేక సమస్యలపై ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ముఖ్యంగా డిఎస్సీ అభ్యర్థులు 1:1 విధానంలో తలెత్తిన సమస్యను పరిష్కరించాలంటూ తమ విన్నపాన్ని ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎంపీ సానా సతీష్ బాబు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఈ సమస్యను వెంటనే తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, నాయకులు తోట నవీన్, నులుకుర్తి వెంకటేశ్వరరావు,వి.వై. దాసు,గింజాల శ్రీనివాస్, ఎంపీ కార్యాలయ ఇన్చార్జి మేకా లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ 50వ వార్షికోత్సవ వేడుకలు

**తిరుపతి,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** మంగళ్ విద్యాలయం, పేటమిట్ట గ్రామమునందు 50వ శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే నెపంతో పాటూరి రాజగోపాల్ నాయుడు స్ఫూర్తితో డాక్టర్ రామచంద్ర నాయుడు, శ్రీకృష్ణదేవరాయ విద్యాసాంస్కృతిక సంఘాన్ని స్థాపించి, అందులో ఎంతో మంది దాతలను భాగస్వాములుగా చేసి, పదవ తరగతిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు మరియు ఇంటర్, డిగ్రీ , బీటెక్, సిఏ మొదలైన కోర్సుల్లో ప్రతిభ కనపరచిన 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు 50 లక్షల రూపాయలు ఉపకార వేతనాలను అందించారు . గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ ఇటీవల తాను రాసిన స్వీయ చరిత్ర పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఆ పుస్తకం మొదటి ముద్రణలోని 5000 పుస్తకాలు అమ్ముడయ్యాయి. ఆ పుస్తకాల ద్వారా వచ్చిన నగదును గత సంవత్సరము అక్షరాల 50 లక్షల రూపాయలు, ఈ ఏడాది 50 లక్షల రూపాయలు మొత్తం కలిపి కోటి రూపాయలు పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో ఆ మొత్తాన్ని ట్రస్టుకు విరాళంగా అందించడానికి చాలా సంతోషపడుతున్నామని అదేవిధంగా ఇది నా డబ్బు కాదు, పదివేల మంది చేతుల ద్వారా విరాళంగా అందించారు. ఈ సందర్భంగా అమర రాజా సంస్థల అధినేత రామచంద్ర నాయుడు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా 1968లో 1000 రూపాయల పెట్టుబడితో ఈ ట్రస్ట్ ను స్థాపించగా నేడు 10 కోట్లు దాటింది. విద్యార్థులు భవిష్యత్తులో స్థిరపడి ఈ సంస్థకు మరింత చేయూతనిస్తే మరి కొంతమందికి సహాయం చేయవచ్చని సూచించారు. శ్రీ కృష్ణ దేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ అధ్యక్షురాలు అయిన డాక్టర్ గౌరినేని రమాదేవి గారు మాట్లాడుతూ లబ్ధి పొందిన విద్యార్థులందరూ చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని అన్నారు.అలాగే ప్రణీత్ పెనుమాడు డైరెక్టర్ ఆఫ్ ఎడిపై విద్యాసంస్థల అధినేత మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంతైనా అవసరం అని గుర్తించి , గల్లా రామచంద్ర నాయుడు పేద విద్యార్థులు




భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించి ఉపకార వేతనాలు అందించడం ఎంతో ప్రశంసనీయం అని మెచ్చుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా అలరించాయి. ఈ సంస్థ కార్యదర్శి మహదేవ నాయుడు, కార్యవర్గ సభ్యులైన, సతీష్ రాళ్ళపల్లి, బాలాజీ కిరణ్ , ప్రణీత్ సుధీర్, డా. ప్రసాద్, ఉమాకాంత్, పేటమిట్ట సర్పంచ్ గల్లా రాధాక్రిష్ణ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, దాతలు, పుర ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఘన స్వాగతం పలికిన బిజెపి నేతలు

**కేంద్ర మంత్రి కి స్వాగతం పలకటం సంతోషాన్నిచ్చిందన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 3 (వార్తాప్రభ):**హైదరాబాద్‌లో జరుగుతున్న జీటో కనెక్ట్ %-% 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కి శుక్రవారం బేగంపేట్ విమానాశ్రయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు,పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,కొండ విశ్వేశ్వర్ రెడ్డి,మరియు ఇతర నాయకులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కి స్వాగత కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బిజెపి పార్టీ చేపట్టే కార్యక్రమాలలో పాల్గొనడంతో పార్టీని మరింత ప్రజలలోకి తీసుకుపోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## బిజెపి నేత రవికుమార్ యాదవ్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బిజెపి శ్రేణులు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 3 (వార్తాప్రభ):**దసరా పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి నాయకులు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి నాయకులు డివిజన్ అద్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్,మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

**గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**



**మల్కాజిగిరి అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తెలిపారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ షిరిడి సాయిబాబా

**గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**

**మల్కాజిగిరి :అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ షిరిడి సాయిబాబా అని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు మల్కాజ్ గిరి సాయి నగర్ లోని సాయిబాబా ఆలయంలో శ్రీ షిరిడి సాయిబాబా సమాధి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ హాజరై బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కష్టాల కడలి నుంచి విజయాలకు నాంది పలికే పండగ "విజయదశమి"

**● కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 3 (వార్తాప్రభ):**విజయదశమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో దసరా ఉత్సవాలను కన్నేపల్లి రామచంద్ర మూర్తి గురువు ఆశీస్సులతో మరియు ముఖ్య అతిథులుగా విచ్చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన జమ్మికొమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్బంగా రామాలయం ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. రావణ దహనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంప్రదాయబద్ధంగా నిర్వహించి రావణాసురుడిని దహనం చేశారు. ఈ సందర్బంగా విచ్చేసిన భక్తులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంఐజి లోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం అభిషేక్ యాదవ్ విచ్చేసి యువతలో జోష్ నింపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..కష్టాల కడలి నుంచి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని,ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు,సీనియర్ నాయకులు,రామాలయం ఆలయ కమిటీ సభ్యులు,ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు,శ్రేయోభిలాషులు,భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాచిగూడ - అనకాపల్లి రైలుకు మల్కాజ్ గిరి లో ఘన స్వాగతం




**హైదరాబాద్ :అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహాత్మా గాంధీ జయంతి, దసరా, సౌత్ సెంట్రల్ రైల్వే 59 వ వార్షికోత్సవ సందర్భంలోపండుగ ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన 07055 కాచిగూడ - అనకాపల్లి రైలుకు మల్కాజ్ గిరి పురజనులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ రైలు ప్రతి గురువారం సాయంత్రంకాచీగూడలో 4-50 బయలు దేరి మల్కాజ్ గిరి 5 -10/ 5-12, అనకాపల్లి మరుసటి రోజు 8-00 చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం అనకాపల్లి సాయంత్రం 5-35 మల్కాజ్ గిరి 6-43 / 6-45 కాచిగూడ 09-00 చేరుకొంటుందని నూర్ తెలిపారు. రైలు ప్రయాణికుల సంఘం ప్రతినిధులు ఏ.వీ స్వామి, కరీమా, పి భరద్వాజ్, వహీదా, ధనుంజయ్, హసీనా, రామచంద్ర రెడ్డి పాల్కొని మల్కాజ్ గిరి లో హల్ట్ సౌకర్యం కల్పించినందుకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, డివిజినల్ రైల్వేమేనేజర్, హైదరాబాద్ డివిజన్ సంతోష్ కుమార్ వర్మ ఇతర అధికారులకు, సిబ్బందికిదసరా శుభాకాంక్షలు తెలిపారు. రాయలసీమ ఎక్స్ ప్రెస్ ను మల్కాజ్ గిరి లో నిలపాలని పలువురు కోరారు.

# శిల్పారామం లో "సారీస్ ఆఫ్ ఇండియా మేళ"

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 3 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సిద్ధేంద్ర కూచిపూడి డాన్స్ ఇన్స్టిట్యూట్ గురువర్యులు సుధా స్రవంతి మరియు సాయి గౌరీ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతనో అలరించింది. అంబపరకు,విఘ్నరాజం భజేయం,రామ రామ,మహా గణపతిమ్,కృష్ణం కలయసఖి సుందరం,నటేశ కౌత్వం,చక్ర రాజా,అంబే అంబికే,ఓంకారం సృష్టి సారం,దశావతారాలు,కొలని దోపరికి, ఆపదుద్ధారక స్తోత్రం,భాగ్యదా లక్ష్మి వరమ్మ, శ్రీలలిత శివజ్యోతి,గణపతి తాళం,నమో నమో దుర్గే,శివాష్టకం,మహిషాసురమర్దిని, జగమంతా,మంగళం అంశాలను లిఖిత,లలిత,లికితేష్,నిత్య, ధన్విత,కీర్తన,విజ్ఞత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తాం

**చరిత్ర తిరగరాయబోతున్నాం**

**కాంగ్రెస్, బిఆర్ఎస్ లను ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారు**

**కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, అక్టోబర్ 3: (వార్తాప్రభ):** "అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్... లోకల్ బాడీ ఎన్నికల తరువాత ఇక్కడున్న వారిలో చాలా మంది ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలవబోతున్నారు. ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోంది. సర్వే నివేదికలన్నీ ఇదే విషయం తేటతెల్లం చేస్తున్నాయి." అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు శుక్రవారం కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి సత్యనారాయణ, రెడ్డబోయిన గోపి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కోమాల అంజనేయులు, వాసాల రమేశ్, రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ఈ సమావేశానికి వచ్చిన వాళ్లకు అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్ చెబుతున్నా. లోకల్ బాడీ ఎన్నికల తరువాత ఇక్కడున్న వారిలో చాలా మంది ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలవబోతున్నారు. ఈసారి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాలను బీజేపీ కైవసం చేసుకోబోతోంది. సర్వే నివేదికలన్నీ ఇదే విషయం తేటతెల్లం చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎప్పుడెప్పుడు ఓడిద్దామా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. నేను సైతం ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్నా. మిమ్ముల్ని ప్రజాప్రతినిధులుగా గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నా. పంచాయతీలకు నిధులిస్తోంది, అభివృద్ధి చేస్తోంది కూడా కేంద్ర నిధులతోనే. ప్రతి పల్లెలో ఉపాధి హామీ పనులు, ప్రధాని సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ సహా అబివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నవి. కేంద్రం నిధులివ్వకపోతే ఎప్పుడో ఆత్మహత్య చేసుకునేవాళ్లని తాజామాజీ సర్పంచులు కూడా చెబుతున్నారు. వాళ్లే మన బ్రాండ్ అంబాసిడర్లు. ఉద్యోగులు, ఉపాధ్యాయులుసహా అన్ని వర్గాల ఉద్యోగులు కాంగ్రెస్ పై కోపంతో ఉన్నారు. మహిళలు, వృద్దులు, రైతులు ఎవరూ ఆ పార్టీకి ఓట్లేసే పరిస్థితి లేదు. మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. వృద్దలుకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని మోసం చేస్తామన్నారు. రైతు కూలీలకు రైతు భరోసా ఇయ్యలే. రైతులకు కూడా ఒక్కసారే భరోసా నిధులిచ్చారు. ఎన్నికల తరువాత రైతు భరోసా పైసలు కూడా ఎగ్గొట్టబోతున్నారు. అంతెందుకు 22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చారా? ఇయ్యలేదు. ప్రజలంతా కాంగ్రెస్ పేరొత్తితే తిడుతున్నారు. అందరూ బీజేపీవైపు చూస్తున్నారు. ఇగ ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి పోలింగ్ బూత్ వద్దకు తీసుకొచ్చి ఓట్లేసి బాధ్యత తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా బీజేపీ బలం, బలగం పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పనైపోయింది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ కూడా చేయకుండా చేతులెత్తేసింది. కాంగ్రెస్ కు టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేద్దామంటే అభ్యర్థి కూడా దొరకలే. వందల కోట్లు కుమ్మరించినా కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని గెలిపించుకోలేకపోయింది. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ గ్రాఫ్ పెరగడమే కాదు....జనమంతా బీజేపీవైపే చూస్తున్నారు. ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లు గెలుచుకోవడానికి ఇంతకంటే మంచి అవకాశం రాదు. నేను సర్వేలు చేయించిన. కరీంనగర్ జిల్లా పరిషత్ పీఠంపై ఈసారి కాషాయ జెండాను ఎగరేయబోతున్నాం. నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేసి సిరిసిల్ల జిల్లా పరిషత్ ఛైర్మన్ పీఠాన్ని కూడా దక్కించుకుందాం. ఈసారి కొత్త చరిత్రను స్రుష్టిద్దాం. కాంగ్రెస్ ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నరు కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు ఎట్లా నిర్వీర్యమయ్యాయో, కేంద్ర నిధులు ఎట్లా డైవర్ట్ అయ్యాయో తాజామాజీ సర్పంచులను అడిగితే వాళ్లే చెబుతారు. చేసిన పనులకు బిల్లులివ్వక పోవడంతో సర్పంచులు తీవ్రంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. చాలా మంది సర్పంచులు అప్పులు చెల్లించలేక ఊళ్లో ముఖం చూపలేక ఊరొదిలి హైదరాబాద్ పోయి కూలీ పనులు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో గ్రామ పంచాయతీలకు నయాపైసా కూడా ఇయ్యలే. రాష్ట్ర ప్రభుత్వాలు నిధులివ్వకపోవడంతో పంచాయతీల్లో పాలన పడకేసింది. ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు జరపకుండా కేంద్ర నిధులు ఆగిపోయాయి. గ్రామాల్లో చెత్త తీద్దామంటే ట్రాక్టర్లకు డీజిల్ పోసేటోడు కూడా దిక్కులేదు. పోనీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు దిక్కేలేదు. 1. మహిళలకు ప్రతినెలా 2500, 2.రైతులు, కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు 3.ఇల్లులేని వారందరికీ ఇండ్లు 4.వృద్దులకు 4 వేల పెన్షన్ పెంపు 5.విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు 6.నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు..... వీటిలో ఒక్కటైనా అమలు చేశారా? అంటే అదీ లేదు. ఇవిగాక మేనిఫెస్టోలో మరో 420 హామీలను ఇచ్చినా వాటిని గాలికొదిలేసింది. ప్రజలు కాంగ్రెసోళ్లపై తీవ్రమైన అసంత్రుప్తితో ఉన్నారు. ఎప్పుడెప్పుడు ఓడించి బుద్ది చెప్పాలా? అని ఎదురు చూస్తున్నరు. ఈ ఎన్నికల్లో తాజామాజీ సర్పంచులు, మహిళలు, రైతులు, వృద్దులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులే బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు. ఎందుకంటే ఆ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన ద్రోహం చేసింది. ఆ వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదు. ప్రతి ఊరిలో 50 నుండి 90 శాతం మంది కాంగ్రెస్ హామీలకు ప్రభావితులైన వాళ్లే. కాంగ్రెస్ చేసిన మోసాలను మరోసారి వివరిస్తాం. ఆ పార్టీని ఓడిస్తేనే బుద్ది వస్తుందని, హామీలను అమలు చేయాలనే సోయి వస్తుందనే విషయాన్ని వివరిస్తాం. బీజేపీని గెలిపిస్తే వాళ్ల పక్షాన పోరాడతామనే విషయాన్ని చెబుదాం. బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామనే భరోసా కల్పిద్దాం.

# వార్తా ప్రభ హైదరాబాద్

## మహాత్మా గాంధీ కి సుజాతనగర్ లో ఘన నివాళులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి),**మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న జాతి పీత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో వేసి ఘన నివాళులు అర్పించిన రేపాక, వెంకటేశ్వరరావు పైడా,రాజేంద్రప్రసాద్ మడిపల్లి శ్రీనివాస్

## జిహెచ్ఎంసి కార్మికులకు చీరలు పంపిణీ చేసిన వీరేష్ యాదవ్



**కూకట్ పల్లి, అక్టోబర్3(వార్తాప్రభ):**విజయదశమి పురస్కరించుకొని హనుమాన్ నగర్ కమ్యూనిటీ హాల్లో వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్మికులకు చీరలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విరేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అమ్మవారి కృప కటాక్షాలతో అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సేవ చేసే జిహెచ్ఎంసి కార్మికులకు చీరలు అందజేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎం.విఠల్,టి.నర్సింలు, ఏక్నాథ్ దున్గే,శంకర్ సింగ్,పరమేష్ గౌడ్,వెంకట్ యాదవ్, బసవరాజ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కూకట్ పల్లి, అక్టోబర్3(వార్తాప్రభ):**నహనుమాన్ మాజీ అధ్యక్షుడు వెంకటయ్య కుమార్తె భువనేశ్వరి అల్లుడు స్వామి వివాహ వేడుకకు శుక్రవారం ఆల్విన్ కాలనీ సాయి కళ్యాణమండపంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎం.విఠల్,టి.నర్సింలు,ఏక్ నాథ్ దున్గే,రాజు,శంకర్ సింగ్,పరమేష్ గౌడ్,కాసిం యాదవ్,రాములు ప్రకాష్,వెంకట్ యాదవ్,కుటుంబ సభ్యులు,బంధువులు, కాలనీవాసులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో 1-6 తరగతుల కోసం అడ్మిషన్లు ప్రారంభం

**హైదరాబాద్: అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థుల భవిష్యత్తును సమగ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, చదువుతో పాటు క్రీడలు, ఉన్నత విలువలతో పాటు నైపుణ్యత, వ్యక్తిత్వ వికాసంతో పాటు అత్యుత్తమ బోధన అందించే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లో గ్రేడ్ 1 నుండి 6 వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ స్కూల్‌లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా అకడమిక్, స్పోర్ట్స్, కో-కరిక్యులర్ కార్యక్రమాలు సమన్వయంతో కొనసాగుతున్నాయి. క్రమశిక్షణ, విలువలపై దృష్టి పెట్టడంతో పాటు, పిల్లలలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం yip-school.in వెబ్‌సైట్‌ను లేదా 9059196161 నెంబర్‌ను సంప్రదించవచ్చును.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముక్ దావులూరి జి మురళి జి...**

**కరీంనగర్, అక్టోబర్ 03: :(వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్ జి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్. ఎస్. ఎస్. టవర్ సర్కిల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాందేవ్ బాబా మందిర్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు.